S TV
SAMAYAM

epaper.samayamdaily.net
APTEL/26/A3949
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ, విశేష ప్రజాదారణ పొందుతున్న 'సమయం న్యూస్' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించండి.
7036644111, 9490140565

సంపుటి: 1 | సంచిక: 64 | ఎడిటర్ : అలీ ముర్తుజా | శనివారం 5 సెప్టెంబర్ 2026 | ప్రచురణ : విజయవాడ | పేజీలు: 8 | వెల: రూ.5 |



వార్డుల పునర్విభజన
## షెడ్యూల్!
ఏపీ కార్పొరేషన్లలో మార్పులు
2011 జనాభా లెక్కలే ప్రాతిపదిక
14న అధికారిక గెజిట్ విడుదల
2



## కట్టమంచి సేవలు అమోఘం
పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
3




# సమ్మెకు ముందే బుజ్జగింపు!

నేడు ముఖ్యమంత్రితో 11 సంఘాల సమావేశం

ఉద్యోగుల డిమాండ్లపై సర్కారు సానుకూలం

- భేటీ కానున్న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్
- ఆర్థిక, సర్వీసు సమస్యల పరిష్కారంపై కీలక చర్చలు
- నిరసనలకు ముందే పరిష్కారం చూపేలా వ్యూహం
- ఆర్థిక పరిస్థితులను వివరించనున్న సర్కారు
- ఆర్థికేతర సమస్యలపై తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం

**అమరావతి (సమయం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం దిశగా ఏపీ కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందులో భాగంగానే నేడు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పరిధిలోని పదకొండు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలతో

మిగతా 2 లో

## ఆంధ్రా పేపర్ మిల్స్‌పై చర్యలు తప్పవు!
యాజమాన్యం తీరుపై ఉప ముఖ్యమంత్రి పవన్ ఆగ్రహం
2




## అమ్మ ఆశ్రమంలో లోకేష్!
- కేరళలో ఏపీ మంత్రి పర్యటన
- మాతా అమృతానందమయి ఆశీస్సులు
- అమృత విద్యాపీఠం పరిశీలన

2





టీటీడీ గోశాలలో
## వైభవంగా గోపూజ!
గోకులాష్టమి వేళ శాస్త్రోక్తంగా వేడుకలు
3

# కృష్ణా జలాల పంపకాలపై వీడని ప్రతిష్టంభన!
తాగునీటి వాటాలపై కేఆర్ఎంబీ సమావేశంలో కుదరని ఏకాభిప్రాయం



- కేటాయింపులపై తెలంగాణ, ఏపీ వాడివేడి వాదనలు
- సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయం

వివరాలు 2లో..

## నింగిలోకి ఈవోఎస్-05
- ఇస్రో ఖాతాలో మరో భారీ విజయం!
- భూస్థిర కక్ష్యలో పని చేయనున్న ఇమేజింగ్ శాటిలైట్
- ఐదేళ్ల క్రితం విఫలమైన మిషన్‌కు ప్రత్యామ్నాయం

4





- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు

వివరాలు 4లో..

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం



పర్యాటక కేంద్రంగా
## నిడదవోలు!
అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగం చేస్తామన్న మంత్రి దుర్గేష్
2
కోటసత్తెమ్మ, మదన గోపాలస్వామి ఆలయాల్లో మంత్రి పూజలు

# అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులు!
- ఇచ్ఛాపురంలో రామ్మోహన్ నాయుడు పర్యటన
- కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- టీడీపీలో చేరిన 41 కుటుంబాలు

వివరాలు 3లో..



మహిళపై లైంగిక దాడి యత్నం..
## అడ్డుకున్న వీధికుక్క!
- కోయం బత్తూరులో వెలుగులోకి వచ్చిన ఘటన

4






# అమ్మ ఆశ్రమంలో లోకేష్!

### కేరళలో ఏపీ మంత్రి పర్యటన
### మాతా అమృతానందమయి ఆశీస్సులు
### అమృత విద్యాపీఠం పరిశీలన

**అమరావతి (సమయం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం కేరళలో పర్యటించారు. కొల్లం జిల్లాలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రమైన మాతా అమృతానందమయి (అమ్మ) ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మను దర్శించుకుని ఆమె ఆశీస్సులు అందుకున్నారు. ఇది పూర్తిగా లోకేష్ వ్యక్తిగత పర్యటన అని, అధికారిక కార్యక్రమం కాదని తెలుస్తోంది. అమృతపురిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆశ్రమంలో లోకేష్ దాదాపు మూడు గంటల పాటు గడిపారు. ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మను కలుసుకుని ఆశీర్వాదం పొందారు. ఆశ్రమంలోని గజరాజులకు పండ్లు అందించారు. ఈ పర్యటన తనకు ఎంతో ఆధ్యాత్మిక సంతృప్తినిచ్చిందని లోకేష్ పేర్కొన్నారు. తన పర్యటనకు సంబంధించిన వివరాలను ఆయన తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా లోకేష్ అక్కడి విద్యాసంస్థలను కూడా పరిశీలించారు. ఆశ్రమ ఆధ్వర్యంలో నడుస్తున్న అమృత విశ్వవిద్యాపీఠంతో పాటు అమృత ఆయుర్వేద కళాశాలను ఆయన సందర్శించారు. అక్కడ విద్యాబోధన, మౌలిక సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏపీ విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాపీఠాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వార్డుల పునర్విభజన షెడ్యూల్!

### ఏపీ కార్పొరేషన్లలో మార్పులు
### 2011 జనాభా లెక్కలే ప్రాతిపదిక
### 14న అధికారిక గెజిట్ విడుదల



**అమరావతి (సమయం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రక్రియకు పురపాలక శాఖ డైరెక్టర్ షెడ్యూల్ విడుదల చేశారు. తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అన్ని ప్రధాన కార్పొరేషన్లకు ఆదేశాలు జారీ చేశారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని ఈ వార్డుల పునర్విభజన చేపట్టనున్నట్లు సమాచారం. వార్డుల విభజన ప్రతిపాదనలపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సలహాలను ఏడు రోజుల పాటు అంటే ఈ నెల పదకొండో తేదీ వరకు స్వీకరించనున్నారు. ఆ తర్వాత పురపాలక డైరెక్టర్ వాటిని పరిశీలించి ఆమోదం తెలుపుతారు. అనంతరం సెప్టెంబర్ 13న వార్డుల తుది ప్రకటన వెలువడుతుంది. మరుసటి రోజు (14న) అధికారిక గెజిట్‌లో ప్రచురిస్తారు. ఈ వార్డుల పునర్విభజన ఆదేశాలు విశాఖపట్నం (జీవీఎంసీ), విజయవాడ, మచిలీపట్నం, కర్నూలు, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు, తిరుపతి, కడప, ఏలూరు, అనంతపురం, చిత్తూరు వంటి రాష్ట్రంలోని ప్రముఖ కార్పొరేషన్లన్నింటికీ వర్తిస్తాయని అధికారులు వెల్లడించారు.

# పెన్షనర్ల సమస్యలకు చెక్!

### 2,306 ఫిర్యాదులు పరిష్కరించిన కేంద్రం
### రక్షణ శాఖ పరిధిలో భారీగా బకాయిల చెల్లింపు
### 72 శాతం కేసుల సత్వర పరిష్కారం

**న్యూఢిల్లీ (సమయం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్‌ఉ3లో భారీగా ఫిర్యాదులు పరిష్కారమయ్యాయి. మొత్తం 2,306 ఫిర్యాదులను పరిష్కరించినట్లు కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### 72 శాతం కేసులకు మోక్షం..

జూలై 7న ప్రారంభమైన ఈ ప్రత్యేక కార్యక్రమం ఆగస్టు 31తో ముగిసింది. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు గుర్తించిన కేసులతో పాటు సీపెన్‌గ్రామ్స్ పోర్టల్‌లో నెలరోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నవి కలిపి మొత్తం 3,193 కేసులను పరిష్కారానికి తీసుకున్నారు. వాటిలో 72 శాతం కేసులకు పరిష్కారం లభించింది. మొత్తం 40 మంత్రిత్వ శాఖలు, విభాగాల సమన్వయంతో ఈ ఫిర్యాదులను పరిష్కరించినట్లు కేంద్రం తెలిపింది. పరిష్కారం పొందిన కేసుల్లో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు ఉండటం ద్వారా డిజిటల్ సేవల విస్తరణకు సీపెన్‌గ్రామ్స్ దోహదపడుతోందని పేర్కొంది.

### లక్షల్లో బకాయిల చెల్లింపు..

ఈ ప్రత్యేక ప్రచారంలో భాగంగా పలు రక్షణ శాఖ పెన్షన్ కేసుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేశారు. కొన్ని కేసుల్లో రూ. 6.27 లక్షల నుంచి రూ. 37.40 లక్షల వరకు కుటుంబ పెన్షన్, వికలాంగ పెన్షన్, యుద్ధ గాయాల పెన్షన్ తదితర బకాయిలు చెల్లించారు.

# సమ్మెకు ముందే బుజ్జగింపు!

(మొదటి పేజీ తరువాయి..)


అత్యంత కీలకమైన భేటీ నిర్వహించనున్నారు. గత కొంతకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు ఆందోళన బాట పట్టాలని భావిస్తున్న తరుణంలో ఈ సమావేశం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ప్రాధాన్యం సంతరించుకుంది.

### తొందరెందుకు?: సీఎం చంద్రబాబు

గురువారం నాడు ఏపీ జేఏసీ ముఖ్య నాయకులు విద్యాసాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను, క్షేత్రస్థాయిలో వారు ఆందోళనలకు సిద్ధమవుతున్న పరిస్థితులను విద్యాసాగర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు.. సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఉద్యోగులకు న్యాయబద్ధంగా చేయాల్సిన ప్రతి పనీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉన్నప్పుడు, ఇప్పటికే అధికారులు ఒకపక్క చర్చలు జరుపుతున్నప్పుడు మీరు ఎందుకు తొందరపడుతున్నారు.. కాస్త ఓర్పు ఎందుకు పట్టలేకపోతున్నారు అని ముఖ్యమంత్రి జేఏసీ నేతలను ప్రశ్నించినట్లు సమాచారం. అయితే తాము కూడా చర్చలను ఆహ్వానిస్తున్నామని, కానీ ఆ చర్చలు కేవలం అధికారుల స్థాయిలోనే కాకుండా నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలోనే జరగాలని ఆకాంక్షిస్తున్నామని జేఏసీ నేతలు బదులిచ్చారు.

### ఉద్యోగుల డిమాండ్లు ఇవే..

ఉద్యోగులు ప్రధానంగా ఆర్థిక, సర్వీసు పరమైన సమస్యల



పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు. నూతన పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటుగా పాత పీఆర్సీ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు తక్షణమే విడుదల చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్. అంతేకాకుండా సరెండర్ లీవులు, జీపీఎఫ్ అడ్వాన్సులు వంటి ఆర్థికపరమైన చెల్లింపుల కోసం ఉద్యోగులు పట్టుబడుతున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఇటీవల వివిధ ఉద్యోగ సంఘాలతో సమావేశమై, వారి డిమాండ్లకు న్యాయం చేసేందుకు, వారి ప్రధాన ఆర్థిక సమస్యలైన పెండింగ్‌లో ఉన్న డీఏ, మధ్యంతర సహాయం (ఐఆర్), పీఆర్సీ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమగ్రంగా చర్చిస్తామని వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా వీఆర్ఏలు, వీఆర్వోలు సహా ఉద్యోగ సంఘాలు, రాష్ట్ర కార్మిక వర్గంలో విస్తృత ఆందోళన, ఉద్యమాలను నివారించడానికి ముఖ్యమంత్రి నుంచి నేరుగా తక్షణ, స్పష్టమైన పరిష్కారాలను డిమాండ్ చేస్తూ తమ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పదేపదే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాయని ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది.

### కార్యాచరణకు సిద్ధమైన ఉద్యోగ సంఘాలు

ఈ నివేదికల ప్రకారం చూస్తే ఉద్యోగుల్లో పేరుకుపోయిన అసంతృప్తిని చల్లార్చేందుకే నేరుగా ముఖ్యమంత్రి రంగంలోకి దిగారని స్పష్టంగా అర్థమవుతోంది. రాష్ట్ర ఖజానా పరిస్థితిని, వాస్తవ ఆర్థిక లోటును ఉద్యోగ సంఘాల ముందు ఉంచి.. వారి డిమాండ్లలో సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ముఖ్యంగా ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించి ఆర్థికపరమైన అంశాలకు సంబంధించి బకాయిల చెల్లింపుపై ఒక నిర్దిష్టమైన చెల్లింపుల క్యాలెండర్ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల ఉద్యోగుల్లో ఉన్న భయాందోళనలు తొలగిపోయి పాలన సజావుగా సాగుతుందని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. సెప్టెంబర్ ఐదో తేదీన (శనివారం) తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించాలని ఏపీ జేఏసీ గతంలోనే నిర్ణయించింది. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించకపోతే సమ్మె లేదా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగాలని, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఉద్యోగ సంఘాలు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డెక్కితే అది పరిపాలనపై, ప్రభుత్వ ప్రతిష్ఠపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని ప్రభుత్వం గ్రహించింది. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలన్నా, పరిపాలన సాఫీగా సాగాలన్నా ప్రభుత్వ యంత్రాంగమైన ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు వారు ఆందోళన బాట పట్టకముందే స్వయంగా పిలిపించి మాట్లాడాలని నిర్ణయించుకున్నారు. ఏది ఏమైనా నేటి ఉన్నతస్థాయి భేటీతో ఉద్యోగుల ప్రధాన సమస్యలకు ఒక సానుకూల పరిష్కారం లభిస్తుందని అంతా భావిస్తున్నారు

# ఆంధ్రా పేపర్ మిల్స్‌పై కఠిన చర్యలు తప్పవు!

### యాజమాన్యం తీరుపై ఉప ముఖ్యమంత్రి పవన్ ఆగ్రహం

**అమరావతి (సమయం న్యూస్):** ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యం తీరుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరి నది కాలుష్యానికి ఆంధ్రా పేపర్ మిల్సే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. నదిలోకి కాలుష్యాన్ని వదిలేస్తూ పన్నులు మాత్రం ఎగ్గొడుతున్నారని మండిపడ్డారు. ఆంధ్రా పేపర్ మిల్స్ పన్నులు చెల్లించి పుష్కర కాలం దాటిపోయిందని పవన్ కల్యాణ్ తెలిపారు. పన్నులు చెల్లించమంటే కోర్టులకెక్కి కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. పన్నులు చెల్లించే విషయంలో ఇంతటి బాధ్యతారాహిత్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. తప్పు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇచ్చినా స్పందించడం లేదన్నారు. నోటీసు పంపి మూడు నెలల సమయం ఇచ్చినా కనీస స్పందన లేదని, ఆంధ్రా పేపర్ మిల్స్‌పై ఇక ఏమాత్రం ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

### కోర్టుల పేరుతో కాలయాపన

రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గోదావరి నది కాలుష్యంపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా గోదావరి నది ఒడ్డున ఉన్న పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థ జలాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ వ్యర్థాలు గోదావరి జలాల్లో కలవకుండా తగిన చర్యలు తీసుకునేలా ఆయా కంపెనీల యాజమాన్యాలకు సమయం ఇచ్చారు. అయినప్పటికీ ఆంధ్రా పేపర్ మిల్స్ వంటి పలు యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను



ధిక్కరించి కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తుండటం గమనార్హం.

# కృష్ణా జలాల పంపకాలపై వీడని ప్రతిష్టంభన!

- తాగునీటి వాటాలపై కేఆర్ఎంబీ సమావేశంలో కుదరని ఏకాభిప్రాయం కరువు
- కేటాయింపులపై తెలంగాణ, ఏపీ వాడివేడి వాదనలు
- సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయం

**న్యూఢిల్లీ (సమయం న్యూస్):** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకాలపై నెలకొన్న వివాదం కొలిక్కి రాలేదు. శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం అసంపూర్తిగా ముగిసింది. తాగునీటి వాటాల కేటాయింపు, ఉమ్మడి జలాశయాల నుంచి నీటి వినియోగం తదితర అంశాలపై ఇరు రాష్ట్రాల అధికారులు తమ వాదనలను బలంగా వినిపించడంతో సమావేశం వాడీవేడిగా సాగింది. నీటి పంపకాలపై ఎలాంటి ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. తాగునీటి వాటాల కేటాయింపుపై జరిగిన ఈ సమావేశంలో కేఆర్ఎంబీ పలు కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే ప్రాజెక్టుల నుంచి దిగువకు నీటిని విడుదల చేయొద్దని స్పష్టం చేసింది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలని సూచించింది. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని, ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువగా ఉన్నందున పొదుపుగా వాడుకోవాలని హితవు పలికింది. విభజన చట్టం ప్రకారం కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని బోర్డు స్పష్టం చేసింది.

### ఎవరి వాదన వారిదే..

సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున తాగునీటి కోసం 50:50 నిష్పత్తిలో నీటిని కేటాయించాలని కోరారు. ఏపీ పాత నిష్పత్తి 66:34 మేరకే ఇవ్వాలని డిమాండ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. పోతిరెడ్డిపాడు, వెలిగొండ నుంచి ఏపీ నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలిస్తోందని ఆయన ఆరోపించారు. మరోవైపు ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి మాట్లాడుతూ.. పాత నిష్పత్తిలోనే నీటిని పంపిణీ చేయాలని,



తమకు 104 టీఎంసీలు అవసరమని స్పష్టం చేశారు. తెలంగాణ 200 టీఎంసీలు అడగడం సహేతుకం కాదన్నారు. తెలంగాణ కరెంట్ కోసమే శ్రీశైలంలో నీటిని వాడుకుంటోందని ఆరోపించారు. తాము వాటా మేరకే పోతిరెడ్డిపాడు, వెలిగొండ నుంచి నీటిని తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఇరు రాష్ట్రాలూ ఎవరి వాదనకు వారు కట్టుబడి ఉండటంతో సమస్యపై మళ్లీ ప్రతిష్టంభన ఏర్పడింది.

# పర్యాటక కేంద్రంగా నిడదవోలు!

- అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగం చేస్తామన్న మంత్రి దుర్గేష్
- కోటసత్తెమ్మ, మదన గోపాలస్వామి ఆలయాల్లో మంత్రి పూజలు
- రాష్ట్రంలోనే నంబర్-1 నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని హామీ

**నిడదవోలు (సమయం న్యూస్):** నిడదవోలును ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శ్రావణ శుక్రవారం, శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని ఆయన నిడదవోలు పట్టణంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ మదన గోపాలస్వామి దేవస్థానాన్ని, తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ ఆలయాన్ని సందర్శించారు. పూర్తి తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ పంచకట్టులో విచ్చేసిన మంత్రి.. అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, వేదపండితులు ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులతో మంత్రి ముచ్చటించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తున్న మహిళా భక్తులను పలకరించారు.

### అఖండ గోదావరిలో అంతర్భాగంగా..

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. నిడదవోలు ప్రాంతాన్ని అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో అంతర్భాగం చేసి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కోటసత్తెమ్మ అమ్మవారి ఆలయంలో భక్తుల కోసం నిర్మించిన వసతి సౌకర్యాలు పూర్తయ్యాయని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని చెప్పారు. చినకాశీరేవులో ఘాట్ల ఆధునికీకరణ, శెట్టిపేట గోదావరి కెనాల్‌లో బోటింగ్, వేసైడ్ రెస్టారెంట్, ప్రత్యేక పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. నిడదవోలును రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు.



భగవద్గీత ద్వారా మానవాళికి కర్తవ్యాన్ని, జ్ఞానాన్ని అందించిన శ్రీకృష్ణ భగవానుడి తత్వం అనుసరణీయమని మంత్రి పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులు, అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్, ఈవో, అర్చకులు, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులు!

- ఇచ్ఛాపురంలో రామ్మోహన్ నాయుడు పర్యటన
- కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- టీడీపీలో చేరిన 41 కుటుంబాలు



**ఇచ్ఛాపురం (సమయం న్యూస్):** కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో శ్రీకాకుళం జిల్లాలోని అనేక దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ప్రజలకు చేరువ చేస్తూ వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని ఆయన వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వ విప్ అశోక్‌తో కలిసి ఆయన ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పర్యటించారు. మౌలిక వసతులను మరింత విస్తృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో భాగంగా కంచిలి మండలం పోలేరులో రూ. 1.31 కోట్లతో వేసిన రెండు బీటీ రోడ్లను కేంద్రమంత్రి ప్రారంభించారు. ఇచ్ఛాపురం రాజావారి మైదానంలో కోల్ ఇండియా నిధులు రూ. 2.29 కోట్లతో నిర్మించనున్న బ్యాడ్మింటన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు భూమిపూజ చేశారు. మున్సిపాల్టీ పరిధిలో సుమారు 6 కోట్లతో రెండు రైల్వే అండర్ బ్రిడ్జిలకు (ఆర్.యూ.బీ), రాజపురంలో 20 లక్షలతో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కవిటి మండలం భైరిపురంలో బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ప్రారంభించారు. కంచిలి మండలం గుండం గ్రామంలో 41 కుటుంబాలను టీడీపీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జనసేన ఇంచార్జ్ దాసరి రాజు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరిపురపు తేజేశ్వరరావు, వంశధార ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అరవల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కట్టమంచి సేవలు అమోఘం

- తెలుగు సాహిత్య విమర్శకు ఆద్యుడు
- ఆచార్య సిమ్మన్న రాసిన గ్రంథావిష్కరణ
- పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- తెలుగు భాషను కాపాడుకోవాలని పిలుపు




**విశాఖపట్నం (సమయం న్యూస్):** తెలుగు సాహిత్య విమర్శకు ప్రథమ ఆచార్యులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. తిమ్మాపురం విజ్ఞాన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆచార్య వెలమల సిమ్మన్న రాసిన 'అభినవ విమర్శకు మార్గదర్శి కట్టమంచి' అనే గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్ర విశ్వకళాపరిషత్ అంతర్జాతీయ స్థాయికి ఎదగడంలో కట్టమంచి చేసిన సేవలు అమోఘం, అద్వితీయం అని ప్రశంసించారు. గ్రంథ రచయిత సిమ్మన్న సాహిత్య సింహంలా మాట్లాడారని, శాస్త్రీయంగా, హేతుబద్ధంగా ఈ విమర్శ గ్రంథాన్ని రచించారని అభినందించారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్ 100 సంవత్సరాల పండుగను ఇటీవల జరుపుకుందని, కట్టమంచి ఉప కులపతిగా బాధ్యతలు చేపట్టి కూడా 100 ఏళ్లు అవుతోందని వెంకయ్య నాయుడు గుర్తుచేశారు. ఈ తరుణంలో సిమ్మన్న రాసిన 100వ గ్రంథం ఆవిష్కృతం కావడం ఆనందంగా ఉందన్నారు. ముసలమ్మ మరణం, నవయామిని కవితత్త్వ విచారం, అర్థశాస్త్రము, పంచమి, వ్యాస మంజరి తదితర గ్రంథాలు రాసి కట్టమంచి ఆధునిక యుగానికి యుగపురుషుడయ్యారని ప్రశంసించారు. ఈ పుస్తకం భావితరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఉద్ఘాటించారు. సభాధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ.. సిమ్మన్న గ్రంథాలు వివిధ పోటీ పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులకు భాష, సాహిత్యంపై మక్కువ పెరిగేలా విజ్ఞాన్ విద్యాసంస్థలు ప్రతి నెలా ఒక ప్రత్యేక ఉపన్యాసం ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం విజ్ఞాన్ విద్యాసంస్థల సీఈవో శ్రీకాంత్ మాట్లాడుతూ.. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ సభలో ప్రిన్సిపాల్ పూర్ణిమ, ఆచార్య నల్లా సత్యనారాయణ, తెలుగు, హిందీ శాఖల విద్యార్థులు, ఆచార్యులు, భాషాభిమానులు పాల్గొన్నారు.

# పల్లె చెరువులకు కొత్త కళ!

**పవన్ కళ్యాణ్ చొరవతో ఆధునికీకరణ**

**105 చెరువులకు 50 కోట్ల నిధులు**

**సెప్టెంబర్ నెలాఖరుకల్లా పనుల పూర్తికి ఆదేశం**



**అమరావతి (సమయం న్యూస్):** సాగునీటి వనరుల సంరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల వరకు సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఆయన చొరవకు 'ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన' పథకం తోడవడంతో రాష్ట్రవ్యాప్తంగా పల్లె చెరువులు, సరస్సుల పునరుజ్జీవనానికి కొత్త ఊపు వచ్చింది. చెరువులకు కొత్త జీవం పోయడమే కాకుండా, వాటిని మరింత సమర్థవంతమైన సాగునీటి వనరులుగా తీర్చిదిద్దే దిశగా ఆయన ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. చెరువుల ఆధునీకరణ ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటంతో పాటు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వాతావరణాన్ని అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం మొత్తం రూ. 50 కోట్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 26 చెరువులను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అనంతపురం, పల్నాడు, శ్రీ సత్యసాయి, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఇప్పటికే చెరువుల అభివృద్ధి పూర్తయ్యి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో శరవేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పనులను చేపడుతున్నారు. ఈ కార్యక్రమం పూర్తయితే చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు సాగునీటి వనరులు మరింత బలోపేతం కానున్నాయి. అభివృద్ధి పనుల వేగంతో పాటు వాటి నాణ్యతపై కూడా పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, ప్రతి పని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయో లేదో పరిశీలిస్తున్నారు. పనులను సెప్టెంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, సీఎం చంద్రబాబు నాయుడుకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు చెప్పారు.


# కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ఊరట!

**పెండింగ్ సమస్యలపై మంత్రి సత్యకుమార్ సానుకూలత**

**రేడియోగ్రాఫర్లకు 30 రోజుల ప్రత్యేక సెలవు**

**నర్సులపై పనిభారం తగ్గిస్తూ కీలక ఉత్తర్వులు**

**అమరావతి (సమయం న్యూస్):** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) విజ్ఞప్తులపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి వీరపాండియన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ చక్రధర్‌బాబు సమీక్షలు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులు కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఊరటనిచ్చేలా పలు కీలక ఉత్తర్వులు జారీ చేశారు.



## రేడియోగ్రాఫర్లకు ప్రత్యేక సెలవులు..

రేడియేషన్ ముప్పును ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ రేడియోగ్రాఫర్లు, రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్లకు ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. బోధనాస్పత్రుల్లో ఎక్స్‌రే, రేడియాలజీ విభాగాల్లో విధులు నిర్వహించే అర్హులైన సిబ్బందికి ప్రతి 11 నెలల విధి పూర్తయిన తర్వాత 30 రోజుల తప్పనిసరి ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ఆదేశించింది. ఈ సెలవును సాధారణ లీవ్ ఖాతా నుంచి మినహాయించరాదని స్పష్టం చేసింది.

## సిబ్బంది సర్దుబాటు, పనిభారం తగ్గింపు..

పీహెచ్‌సీల్లో సిబ్బంది కొరత, విధుల సర్దుబాటుపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. స్థానిక అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని ఆదేశించింది. పగటి సమయంలో ఎంఎన్‌ఓలు, ఎఫ్ఎన్‌ఓల సేవలను, రాత్రి సమయంలో అవసరానికి అనుగుణంగా ఎస్‌ఏడబ్ల్యూల సేవలను వినియోగించాలని సూచించింది. నర్సులపై ఉన్న 12 గంటల నిరంతర విధి భారం తగ్గించేలా కూడా చర్యలు తీసుకున్నారు. పీహెచ్‌సీలో ముగ్గురు నర్సులు పనిచేస్తున్న సందర్భంలో ఒకరు సెలవులో ఉన్నా, మిగిలిన సిబ్బందితో రొటేషన్ పద్ధతిలో విధులు సర్దుబాటు చేయాలని ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న ఏఎన్ఎం సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.



# టీటీడీ గోశాలలో వైభవంగా గోపూజ!

**గోకులాష్టమి వేళ శాస్త్రోక్తంగా వేడుకలు**

**గోమాతకు హారతిచ్చిన ఈవో రవిచంద్ర**

**స్వామివారికి 7 కోట్ల జప పుస్తకాల సమర్పణ**

**తిరుపతి (సమయం న్యూస్):** గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని టీటీడీ శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలలో శుక్రవారం ఉదయం గోపూజ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర గోశాలలోని శ్రీ వేణుగోపాలస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ గోమాత, దూడలకు నూతన వస్త్రాలు, పుష్పమాలలు సమర్పించారు. గోమాతకు ప్రదక్షిణలు చేసి హారతిచ్చారు. అనంతరం ఈవో గోమాత పాలను స్వయంగా పితికి అర్చకులకు అందించగా.. ఆ పాలతో శ్రీ వేణుగోపాలస్వామివారికి అభిషేకం నిర్వహించారు. "ఓం నమో వేంకటేశాయ" మహామంత్రాన్ని 7 కోట్ల సార్లు జపించిన జప పుస్తకాలను స్వామివారికి సమర్పించే కార్యక్రమాన్ని ఈవో సందర్శించారు. పూర్ణాహుతిలో పాల్గొని స్వామివారి కృపను కోరారు. గోమాత పూజ భారతీయ సంస్కృతి, సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన సంప్రదాయమని, గోమాతలో సమస్త దేవతా స్వరూపాలను దర్శించే గొప్ప ఆధ్యాత్మిక విశ్వాసం మన సంప్రదాయంలో ఉందని రవిచంద్ర పేర్కొన్నారు. గోసంరక్షణ, గోసేవకు టీటీడీ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ గోశాలను మరింత అభివృద్ధి చేస్తోందని తెలిపారు. గోకులాష్టమి సందర్భంగా ఇక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో ప్రభల గోపీనాథ్, గోశాల డైరెక్టర్ శివకుమార్, విజీవో గిరిధర్, ఇంఛార్జి డీఎల్వో వెంకట సుబ్బానాయుడు తదితర అధికారులు, సిబ్బందితో పాటు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# శానిటైజర్ల దుర్వినియోగంపై ఆందోళన!

**లైసెన్స్ మినహాయింపు ఎత్తివేయాలని కేంద్రానికి లేఖ**

**మద్యానికి ప్రత్యామ్నాయంగా ఇథనాల్ శానిటైజర్ల వాడకం**

**మూడు రిటైల్ షాపుల లైసెన్సుల రద్దుకు చర్యలు**

**విజయవాడ (సమయం న్యూస్):** ఇథనాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్లను కొందరు మద్యానికి ప్రత్యామ్నాయంగా వినియోగిస్తున్న నేపథ్యంలో వాటి నిల్వ, విక్రయాలపై నియంత్రణ అవసరమని రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) డైరెక్టర్ జనరల్ పీ. అరుణ్‌బాబు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో శానిటైజర్ల విక్రయాలకు ఇచ్చిన సేల్ లైసెన్స్ మినహాయింపును ఇథనాల్ ఆధారిత శానిటైజర్లకు ఉపసంహరించాలని కోరుతూ డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ (ఇండియా)కు ఆయన లేఖ రాశారు. విజయవాడలో నిర్వహించిన తనిఖీల్లో కొన్ని మెడికల్ షాపులు పెద్ద మొత్తంలో ఇథనాల్ శానిటైజర్లు విక్రయించినట్లు గుర్తించామని అరుణ్‌బాబు తెలిపారు. పటమటలోని ఓ ఫార్మసీ ఏడాదిన్నరలో సుమారు 33,586 సీసాల 70 శాతం ఇథనాల్ శానిటైజర్ కొనుగోలు చేసి విక్రయించినట్లు బిల్లుల ద్వారా వెల్లడైందన్నారు. ఈ వ్యవహారంలో మూడు రిటైల్ విక్రయ కేంద్రాల లైసెన్సుల రద్దుకు చర్యలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా 2020లో ఇచ్చిన మినహాయింపును సమీక్షించి వెంటనే ఉపసంహరించాలని కేంద్రాన్ని కోరారు.

# సరికొత్తగా హస్త కళలు!

**ఆధునిక డిజైన్లతో సంప్రదాయ కళారూపాలు**

**770 మంది కళాకారులకు ప్రత్యేక శిక్షణ**

**కేంద్రం నుంచి రూ. 1.35 కోట్ల నిధులు**

**అమరావతి (సమయం న్యూస్):** మారుతున్న అభిరుచులు, హస్త కళలకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని హస్త కళాకారులకు మెరుగైన జీవనం, ఆర్థిక భరోసా కలిగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. కళారూపాల తయారీలో ప్రావీణ్యం పెంపొందించడంతో పాటు ఆధునిక డిజైన్ల తయారీ కోసం శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.35 కోట్లను వెచ్చించనుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళారూపాలను తయారు చేస్తున్న 770 మంది హస్త కళాకారులకు ఆయా కళారూపాలను బట్టి నెల, రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధుల్లో తొలి విడతగా రూ. 1.01 కోట్లు మంజూరయ్యాయని ఆమె వెల్లడించారు. రాష్ట్రంలోని ఆయా క్లస్టర్లలో ఉన్న హస్త కళాకారులకు గురు-శిష్య హస్త శిల్ప్ ప్రశిక్షణ్ (జీహెచ్‌పీపీ), డిజైన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్ (డీడీడబ్ల్యూ) ద్వారా నెల, రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. జీహెచ్‌పీపీలో భాగంగా చెక్క బ్లాక్ తయారీ, కలంకారి బ్లాక్ ప్రింటింగ్, దుర్గి రాతి శిల్పం, అగరుబత్తి తయారీ, తాటి ఆకుల కళ, కొబ్బరి చిప్పల కళ, శ్రీకాళహస్తి కలంకారిపై శిక్షణ ఇస్తారు. డీడీడబ్ల్యూ ద్వారా చెక్క శిల్పం, టెర్రకోట బొమ్మలు, హ్యాండ్‌మేడ్ వస్తువులు, అల్లగడ్డ రాతి శిల్పం, వెదురు, చెరకు కళలు, సవర గిరిజన చిత్రకళ, బొబ్బిలి వీణ, ఇమిటేషన్ జ్యువెలరీ తయారీపై శిక్షణ అందిస్తారు. అనంతపురం, పల్నాడు, అనకాపల్లి క్లస్టర్లకు చెందిన 50 మంది చొప్పున మొత్తం 200 మంది అరటి ఫైబర్, చెరకు, వెదురు, ఉడ్ టర్నింగ్, ల్యాకర్‌వేర్, దుర్గి రాతి శిల్ప కళాకారులకు శిక్షణతో పాటు ఇంప్రూవ్డ్ టూల్ కిట్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్ (ఐటీడీపీ) ద్వారా పనిముట్లు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాలు కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్, అనకాపల్లి, కోనసీమ, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, తూర్పు గోదావరి, నంద్యాల, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, అనంతపురం, పల్నాడు కళాకారులకు ఉపయోగపడతాయని సవిత వివరించారు.

## సంపాదకీయం



# ఏఐ నిపుణులకు భారీ డిమాండ్

## వేతనాల్లో 23 శాతం వృద్ధి!

### సీనియర్లకు రూ.89 లక్షలకుపైగా వార్షిక ప్యాకేజీ

### అత్యధిక వేతనాల మార్కెట్‌గా బెంగళూరు

### గట్టి పోటీదారుగా దూసుకొస్తున్న హైదరాబాద్

కృత్రిమ మేధకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. వ్యాపార సంస్థల నుంచి సాంకేతిక కంపెనీల వరకు ఏఐ వినియోగం విస్తరిస్తుండటంతో ఆ రంగంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులకు డిమాండ్‌తో పాటు వేతనాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయి. 2024-2026 మధ్య భారత్‌లో ఏఐ సంబంధిత ఉద్యోగాల వేతనాలు 23 శాతం పెరిగినట్లు ఉద్యోగాల వేదిక ఫౌండిట్ తాజా నివేదిక వెల్లడించింది. మరోవైపు కొన్ని సంప్రదాయ సాంకేతిక ఉద్యోగాల్లో వేతనాలు తగ్గడం లేదా స్తంభించిపోవడంతో ఉద్యోగ మార్కెట్‌లో వేతన వ్యత్యాసం మరింత స్పష్టమవుతోంది. గత ఏడాది ఏఐ రంగంలో వార్షిక ప్రాతిపదికన వేతనాలు 12 శాతం పెరిగాయని నివేదిక తెలిపింది. పరిశీలించిన రంగాల్లో ఇదే అత్యధిక వృద్ధి. కంప్యూటర్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, సెమీకండక్టర్ రంగాలు చెరో 9 శాతం వృద్ధితో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మరోవైపు కంప్యూటర్ హార్డ్‌వేర్, ఈ--కామర్స్ రంగాల్లో గత రెండేళ్లుగా వేతనాలు తగ్గుముఖం పట్టగా.. ఐటీ సేవల రంగంలో పెద్దగా వృద్ధి కనిపించలేదని పేర్కొంది.

**ఏఐలో రూ.89 లక్షల వరకు ప్యాకేజీ**

ఏఐ రంగంలోకి కొత్తగా అడుగుపెడుతున్న వారికీ ఆకర్షణీయమైన వేతనాలు లభిస్తున్నాయి. సున్నా నుంచి మూడేళ్ల అనుభవం ఉన్న నిపుణులకు ఏటా రూ.8.87 లక్షల నుంచి రూ.15.41 లక్షల వరకు వేతనాలు లభిస్తుండగా.. 15 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న వారికి రూ.70.99 లక్షల నుంచి రూ.89.24 లక్షల వరకు అందుతున్నట్లు నివేదిక వెల్లడించింది. అయితే ప్రాంతాలను బట్టి వేతనాల్లో భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఉత్పత్తి సంస్థలు, ఏఐ ఆధారిత అంకుర సంస్థలు, ప్రపంచ సామర్థ్య కేంద్రాలు ఎక్కువగా ఉండటంతో బెంగళూరు దేశంలో అత్యధిక వేతనాలు అందించే మార్కెట్‌గా కొనసాగుతోంది. అక్కడ సీనియర్ ఏఐ నిపుణులు ఏటా రూ.61.70 లక్షల నుంచి రూ.91.25 లక్షల వరకు పొందుతున్నట్లు నివేదిక పేర్కొంది. ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం, ముంబైతో పోలిస్తే ఇది దాదాపు 10 నుంచి 15 శాతం అధికం. సీనియర్ స్థాయిలో చెన్నైతో పోలిస్తే 40 శాతం వరకు ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది.

**బెంగళూరుకు హైదరాబాద్ గట్టి పోటీ**

ఏఐ ఉద్యోగాల విషయంలో హైదరాబాద్ కూడా వేగంగా దూసుకొస్తోంది. నగరంలో ప్రపంచ సామర్థ్య కేంద్రాల విస్తరణ, ఉత్పత్తి ఇంజినీరింగ్, సాంకేతిక రంగాల్లో పెరుగుతున్న పెట్టుబడులతో ఏఐ నిపుణులకు అవకాశాలు విస్తరిస్తున్నాయి. దీంతో అత్యధిక వేతనాల మార్కెట్‌గా ఉన్న బెంగళూరుకు హైదరాబాద్ గట్టి పోటీదారుగా ఎదుగుతోందని నివేదిక పేర్కొంది. సైబర్ సెక్యూరిటీ రంగంలో అత్యధిక వార్షిక వేతన పరిమితి రూ.97.81 లక్షలకు చేరింది. పరిశీలించిన విభాగాలన్నింటిలో ఇదే అత్యధికమని తెలిపింది. ఐటీ సేవల రంగంలో మాత్రం ప్రారంభ వేతనాలు రూ.2.68 లక్షల నుంచి రూ.5.08 లక్షల మధ్య ఉండగా.. 15 ఏళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి రూ.57.55 లక్షల నుంచి రూ.72.13 లక్షల వరకు ఉన్నట్లు పేర్కొంది. గత ఏడాదితో పోలిస్తే ఈ విభాగంలో వేతనాలు ఒక శాతం తగ్గినట్లు నివేదిక వెల్లడించింది. ఉద్యోగుల అనుభవం కంటే సంస్థలకు అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలకే ఇప్పుడు అధిక విలువ లభిస్తోందని ఫౌండిట్ సీఈఓ తరుణ్ సిన్హా పేర్కొన్నారు. ఏఐ వ్యవస్థల నిర్మాణం, సాంకేతిక మౌలిక సదుపాయాల భద్రత, పరిశ్రమల ఆటోమేషన్, ప్రత్యేక ఆరోగ్య సేవలు వంటి రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి సంస్థలు అధిక వేతనాలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. వ్యాపార అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకునే వారి వేతనాలు మరింత పెరిగే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఏఐతో పాటు ఇతర నూతన సాంకేతిక రంగాల్లోనూ వేతనాలు పెరుగుతున్నాయి. గత రెండేళ్లలో సెమీకండక్టర్ రంగంలో వేతనాలు 17 శాతం, పారిశ్రామిక ఆటోమేషన్‌లో 13 శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. పారిశ్రామిక ఆటోమేషన్‌లో సీనియర్ ఉద్యోగుల వార్షిక ప్యాకేజీ రూ.58.90 లక్షలకు, సెమీకండక్టర్ రంగంలో రూ.48.49 లక్షలకు చేరింది. ఆటోమొబైల్ రంగంలో గత ఏడాది 6 శాతం వేతన వృద్ధి నమోదైంది. వైద్య సేవల రంగంలో 8 శాతం పెరుగుదలతో సీనియర్ వేతనాలు రూ.56.70 లక్షలకు చేరాయి. వైద్య పరికరాల రంగంలో 6 శాతం, ఔషధ రంగంలో 4 శాతం వృద్ధి నమోదైంది. మొత్తంగా ఉద్యోగ మార్కెట్‌లో 'అనుభవం ఎంత?' అన్న ప్రశ్న కంటే 'నైపుణ్యం ఏమిటి?' అన్నదే కీలకంగా మారుతోంది. ఏఐ వినియోగం ఇదే వేగంతో విస్తరిస్తే.. ఆ రంగంలో నిరంతరం కొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకునే నిపుణులకు అవకాశాలు, ఆదాయంలో తిరుగుండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# నింగిలోకి ఈవోఎస్-05

- ఇస్రో ఖాతాలో మరో భారీ విజయం!
- శ్రీహరికోట నుంచి ప్రయోగం
- భూస్థిర కక్ష్యలో పనిచేయనున్న ఇమేజింగ్ శాటిలైట్
- భారత ఉపఖండంపై నిరంతర పర్యవేక్షణ
- విపత్తులు.. వ్యవసాయం.. జలవనరులపై కీలక సమాచారం
- ఐదేళ్ల క్రితం విఫలమైన మిషన్‌కు ప్రత్యామ్నాయం

**శ్రీహరికోట, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున 2.55 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. భూస్థిర కక్ష్య నుంచి పనిచేసే భారత ఇమేజింగ్ ఉపగ్రహంగా ఇది కీలక పాత్ర పోషించనుంది. భూమికి దాదాపు 36 వేల కిలోమీటర్ల ఎత్తులోని భూస్థిర కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనున్నారు. భూమి భ్రమణానికి అనుగుణంగా ప్రయాణిస్తూ భారత ఉపఖండం, పరిసర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించే సామర్థ్యం దీనికి ఉంటుంది. తక్కువ ఎత్తులోని కక్ష్యల్లో తిరిగే ఉపగ్రహాలతో పోలిస్తే ఒకే ప్రాంతాన్ని తరచూ పరిశీలించే అవకాశం ఈవోఎస్-05కు ఉండటం ప్రధాన ప్రత్యేకత.

**ప్రతి అరగంటకోసారి భారత్ చిత్రం**

ఈవోఎస్-05 ప్రతి 30 నిమిషాలకు భారత భూభాగాన్ని చిత్రీకరించే సామర్థ్యంతో రూపొందించినట్లు పేర్కొన్నారు. తుఫానులు, వరదలు, అడవి కార్చిచ్చులు వంటి ప్రకృతి విపత్తులను పర్యవేక్షించడంతో పాటు వాతావరణ మార్పులను గమనించేందుకు ఇది ఉపయోగపడనుంది. వ్యవసాయం, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణతో పాటు వ్యూహాత్మక అవసరాలకు కూడా ఈ ఉపగ్రహ సమాచారం కీలకం కానుంది.

**2021 వైఫల్యానికి విజయంతో సమాధానం**

ఇలాంటి లక్ష్యాలతోనే 2021 ఆగస్టులో జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్10 ద్వారా ఈవోఎస్-03 ఉపగ్రహాన్ని ప్రయోగించగా సాంకేతిక సమస్య కారణంగా ఆ మిషన్ విజయవంతం కాలేదు. ఆ తర్వాత చేపట్టిన తాజా మిషన్ విజయవంతం కావడంతో ఇస్రో కీలక మైలురాయిని అందుకుంది. ప్రస్తుతం ఈవోఎస్-05ను భూస్థిర బదిలీ కక్ష్యలో ప్రవేశపెట్టినట్లు ఇస్రో తెలిపింది. ఉపగ్రహంలోని సౌర ఫలకాలు తెరుచుకుని పనిచేస్తున్నాయని పేర్కొంది. రానున్న రోజుల్లో దశలవారీగా కక్ష్యను పెంచుతూ తుది భూస్థిర కక్ష్యలోకి తీసుకెళ్లనున్నారు. భూమిపై విపత్తుల పర్యవేక్షణ నుంచి వ్యవసాయం, జలవనరుల నిర్వహణ వరకు అనేక రంగాలకు ఉపయోగపడే ఈవోఎస్-05 ప్రయోగంతో భారత భూపరిశీలన సామర్థ్యం మరింత బలోపేతం కానుంది.



## భారత అంతరిక్ష సామర్థ్యాలపై విదేశాంగ శాఖ హర్షం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం పట్ల కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) హర్షం వ్యక్తం చేసింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించిన ఈ రాకెట్, దేశంలోనే తొలి జియోసింక్రోనస్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన 'ఈవోఎస్-05' (ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్-05)ను కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ చరిత్రాత్మక విజయం భారత్‌కు ఎంతో గర్వకారణమైన క్షణమని ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కొనియాడారు. ఇస్రో సాంకేతిక సామర్థ్యాలతో పాటు భారతీయ పరిశ్రమలతో పెరుగుతున్న భాగస్వామ్యానికి ఈ విజయం నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. తొలి జియో-ఇమేజింగ్ ఉపగ్రహం ప్రయోగం సక్సెస్ కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

# ట్రంప్ దృష్టిలో అగ్రస్థానంలో మోదీ

## అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:** జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు. భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు. భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.



# మహిళపై లైంగిక దాడి యత్నం.. అడ్డుకున్న వీధికుక్క!

## కోయంబత్తూరులో వెలుగులోకి వచ్చిన ఘటన

### మహిళ కేకలకు స్పందించిన శునకం

**కోయంబత్తూరు, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ మహిళపై 17 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి యత్నించగా.. సమీపంలో ఉన్న వీధికుక్క అడ్డుకుని ఆమెను కాపాడిన ఘటన తమిళనాడులోని కోయంబత్తూరులో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో నమోదవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారగా.. మహిళను రక్షించిన శునకంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. కోయంబత్తూరు సమీపంలోని తుడియలూరు రైల్వే ఓవర్‌బ్రిడ్జి సర్వీస్ రోడ్డులో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. రోడ్డు పక్కన ఓ మహిళ వీధికుక్క సమీపంలో కూర్చుని ఉండగా.. మద్యం మత్తులో ఉన్నట్లు చెబుతున్న 17 ఏళ్ల బాలుడు అక్కడికి వచ్చాడు. తొలుత కుక్కను అక్కడి నుంచి తరిమేందుకు ప్రయత్నించిన బాలుడు అనంతరం మహిళపై లైంగిక దాడికి యత్నించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆ సమయంలో మహిళ గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వీధికుక్క వెంటనే స్పందించింది. బాలుడిపైకి దూసుకెళ్లి అతని కాళ్లను కరిచింది. దీంతో భయపడిన బాలుడు అక్కడి నుంచి పరుగులు తీయగా.. కుక్క కొంతదూరం వరకు తరిమినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కనిపించింది. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టి అదే రోజు బాలుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం న్యాయస్థానం ముందు హాజరుపరచగా అబ్జర్వేషన్ హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోంది. సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ కావడంతో మహిళను కాపాడిన వీధికుక్క చర్యపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రమాదాన్ని గుర్తించి వెంటనే స్పందించిన శునకం వల్లే మహిళ మరింత ప్రమాదం నుంచి బయటపడిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అదే సమయంలో మహిళల భద్రత, బలహీన వర్గాల రక్షణపై మరింత అప్రమత్తత అవసరమన్న చర్చ కూడా ఈ ఘటనతో మళ్లీ ముందుకొచ్చింది.


# ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం

### జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్

### దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు

**ఢిల్లీ, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.





# మైనరు డ్రైవింగ్ తో అనేక అనర్థాలు

**విజయనగరం ట్రాఫిక్ సీఐ ఎస్.రాము**



**విజయనగరం:** మైనర్ డ్రైవింగ్ వల్ల అనేక అనర్థాలు తలెత్తుతున్నాయని విజయనగరం పట్టణ సీఐ ఎస్. రాము అన్నారు. శుక్రవారం విజయనగరం పట్టణం శ్రీనివాస కాలేజ్, తోటపాలెం, బ్యాంకు కాలనీ, కోట జంక్షన్, దాసన్నపేట, మూడు లాంతర్లు, కొత్తపేట, కలెక్టరాఫీసు జంక్షన్ వద్ద మైనరు డ్రైవింగ్ పై శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, పట్టుబడిన మైనర్స్ కు, వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద ట్రాఫిక్ సిఐ ఎస్.రాము కౌన్సిలింగ్ నిర్వహించారు. విజయనగరం ట్రాఫిక్ సీఐ ఎస్.రాము మాట్లాడుతూ. మైనర్ డ్రైవింగ్ నేరమని, మైనర్స్ కు డ్రైవింగ్ చేయడంలో దుడుకుతనం, వాహనాల వేగాన్ని అదుపుచేసే నైపుణ్యం లేకపోవడం వలన రవాణాశాఖ అధికారులు 18సం.లు నిండని మైనర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లు మంజూరు చేయరన్నారు. మైనర్లు ఎవరైనా వాహనాలు నడిపి, రహదారి ప్రమాదాలకు కారకులైతే, అందుకు ఆయా వాహన యజమానులు, తల్లిదండ్రులే బాధ్యులవుతారన్నారు. మైనర్లు రహదారి ప్రమాదాలకు కారకులైతే వారికి లైసెన్స్ లేని కారణంగా బాధితులకు పరిహారాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు మంజూరు చేయవని, వాటిని వాహన యజమానులే చెల్లించాల్సి ఉంటుందన్నారు. యువత రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం వద్దని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు సక్రమంగా ఉండేలా ప్రతీ వాహనదారుడు చూసుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపి, క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉంటే, ప్రభుత్వ ఉద్యోగాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. తల్లిదండ్రులకు నిజంగా వారి పిల్లలపై నిజంగా ప్రేమాభిమానాలుంటే 18 సం.లు నిండకుండా, డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు కాకుండా వారి పిల్లలకు వాహనాలను ఇవ్వద్దనికోరారు. డ్రంకన్ డ్రైవింగ్, మైనరు డ్రైవింగ్ రహదారి ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయన్నారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, రహదారి భద్రత ప్రమాణాలు, నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలకు కారకులు అవుతున్న వారి వలన ఏ తప్పు చేయని కుటుంబాలు, వారి కుటుంబ యజమానులను కోల్పోయి భారీ మూల్యాన్ని చెల్లిస్తున్నాయని ట్రాఫిక్ సిఐ ఎస్.రాము ఆవేదన వ్యక్తం చేశారు. మైనరు డ్రైవింగ్ తో పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసులు పోలీసు స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించి, ఈ-చలనాలను విధించారు.

# పెండింగులోఉన్న జీతాలు తక్షణమే చెల్లించాలి




- చట్టప్రకారం పి.ఎఫ్ డబ్బులు పూర్తిగా చెల్లించాలి
- ఇ.ఎస్.ఐ కార్డులు మంజూరు చేయాలి
- ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నేత బుగత అశోక్

**విజయనగరం, సెప్టెంబర్ 4:** విజయనగరం జి.జి.హెచ్ జరిగిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఉ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ అనుబంధం ) యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విజయనగరం జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బుగత అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ జి.జీ.హెచ్, ఎమ్.హెచ్.సి, ఏరియా, సీ.హెచ్,సీ ఆసుపత్రిల్లో మరియు మెడికల్ కాలేజీ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ కి, సెక్యూరిటీ గార్డులకి, తోటమాలి, ఫైర్ సేఫ్టీ, సి.సి కెమెరా ఆపరేటర్స్, అందరి సూపర్వైజర్లు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

# ఆల్కలైన్ అయినైజ్డ్ నీరు ఆరోగ్యానికి సురక్షితం



**ప్లాంట్ ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**




**విజయనగరం, సెప్టెంబర్ 4:** ఆల్కలైన్ అయినైజ్డ్ నీరు ఆరోగ్యానికి సురక్షితమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం విశాఖ ఆటోనగర్ లో ఆల్కలైన్ అయినైజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో ఆల్కలైన్ అయినైజ్డ్ నీరు చాలా అవసరమని, ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే వైజాగ్ కేంద్రంగా గాజువాక ఆటోనగర్లో అమృత ఆక్వా న్యాచురల్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్థాపించడం గర్వకారణం అన్నారు. ఈ నీటిని తాగటం ద్వారా క్యాన్సర్ వంటి మహమ్మారి నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. అతి తక్కువ ధరకే ఆరోగ్య ప్రధాయిని అయిన ఆల్కలైన్ అయినైజ్డ్ జపనీస్ టెక్నాలజీతో శుద్ధి చేయబడిన మంచినీటిని అమృత ఆక్వా నాచురల్ వారు తక్కువ ధరకే మార్కెట్లో అందుబాటులోకి తీసుకురావడం ప్రజల అదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వం యువతకు ఎం ఎస్ ఎం ఈ ద్వారా అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉపాధి అవకాశాల కోసం పోరుగు రాష్ట్రాలకు వెళుతున్న సంస్కృతిని అంతమొందించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కొత్తగా ఇండస్ట్రీస్ పెట్టాలనుకునే యువతకు మ్యానుఫ్యాక్చరింగ్ మరియు ప్యాకేజింగ్ ఇండస్ట్రీలో అత్యంత లాభదాయకమన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిన ఏడు రాయితీలు హర్షదాయకమన్నారు. సింగల్ విండో కాన్సెప్ట్ లో యువత ఇండస్ట్రీస్ పెట్టుకునే దిశగా ఎం ఎస్ ఎం ఈ వీలుపడతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ శివశంకర్, యాజమాన్యం వారు పాల్గొన్నారు.

# ట్రైన్ లో గంజాయి రవాణాపై ఆకస్మిక తనిఖీలు

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**








**విజయనగరం, సెప్టెంబర్ 4:** రైళ్ళలో గంజాయి అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా సెప్టెంబర్ 4న భవానిపట్నం (ఒడిస్సా) నుండి విశాఖపట్నం (ట్రెయిను నం.58503) పాసింజర్ రైలులో లోకల్ పోలీసు, ఈగల్,జి.ఆర్.పి. పోలీసులతో సంయుక్తంగా బృందాలను ఏర్పాటు చేసి, ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ శుక్రవారం తెలిపారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు లోకల్ పోలీసు, ఈగల్, గవర్నమెంట్ రైల్వే పోలీసులతో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి, భవానిపట్నం (ఒడిస్సా) నుండి విశాఖపట్నం (ట్రెయిను నం.58503) పాసింజర్ రైలులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. గంజాయి ప్రధానంగా ఒడిస్సా రాష్ట్రం నుండి ట్రెయిన్స్ ద్వారా ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణ అవుతుందన్న సమాచారంతో ప్రత్యేకంగా ట్రెయిన్స్ ను లక్ష్యంగా చేసుకొని తనిఖీలు చేపట్టామన్నారు. ఈ బృందం గజపతినగరం రైల్వే స్టేషనులో ఎక్కి విజయనగరం వరకు వరకు ప్రయాణించి, బృందాలుగా ఏర్పడి అన్ని భోగీల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించామన్నారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు ఈ తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి, అధికారులకు ప్రయాణికులతో వ్యవహరించాల్సిన తీరు గురించి గజపతినగరం సిఐ ఎస్.సన్యాసి నాయుడు ముందుగా వివరించి, వారు నిర్వర్తించే విధులు గురించి దిశా నిర్దేశం చేసారు. ట్రెయిన్ లోని అన్ని భోగీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, బ్యాగులను, లగేజ్, సూటికేసులను కుణ్ణంగా పరిశీలించామన్నారు. తనిఖీలో ఎటువంటి గంజాయి లేదా ఇతర నిషేధిత పదార్ధాలు లభించలేదన్నారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్ధాల అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగం గురించి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరు 1972 లేదా డయిల్ 100/112కు అందించాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో గజపతినగరం సిఐ ఎస్.సన్యాసి నాయుడు, గజపతినగరం ఎస్ఐ కిరణ్ కుమార్, ఆండ్ర ఎస్ఐ సీతారం, బుర్జవలస ఎస్ఐ ప్రయోగ మూర్తి మరియు పోలీస్, ఈగల్, జి.ఆర్.పి. సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి కోసం జగనన్న కాలనీవాసుల గోడు



**ప్రత్తిపాడు ప్రతినిధి:** నియోజకవర్గ ప్రత్తిపాడు గ్రామ శివారులోని జగనన్న కాలనీవాసులు నీటి కోసం ఆందోళన గత ఐదు రోజుల నుండి కాలనీలో నీళ్లు రావటం ఆందోళన చెందుతున్నారు. నీళ్లు రావట్లేదని ఎన్నిసార్లు పంచాయతీ వారికి తెలియజేసిన కానీ పట్టించుకోని సంబందిత అధికారులు,సిబ్బందిని అడిగితే పైపు పగిలింది పైపు బాగు చేయాలి, చేస్తూనామంటూ రోజులు గడుపుతున్నారే తప్పా.. సమస్య పరిష్కరించటం లేదని జగనన్న కాలనీ వాసులు ఆవేదన పడుతున్నారు. పగటిపూట కనీసం ఇంట్లో వాడుకోటానికి నీళ్లు కూడా లేవంటూ ఆగ్రహం చెందుతూ దగ్గర్లోకి ఎక్కడికైనా వెళ్లి నీళ్లు తెచ్చుకుందామనుకుంటే నీళు వసతి లేదంటూ వాపోయారు. ప్రత్తిపాడు గ్రామ ప్రజలు పంచాయతీ ఆఫీస్ వెళ్లి అక్కడ ఎవరికి సమస్యను తెలియజేయాలో అర్థం కానీ పరిస్థితి అని,అడుగుతున్నా పట్టించుకోని సిబ్బంది అధికారులు,కనీసం పత్తిపాడు లో పంచాయతీ సెక్రెటరీ ప్రజలకి అందుబాటులో ఉండరని, ఎన్నికలప్పుడు ఇంటి ఇంటికి తిరిగి ఓట్లు వేపించుకున్న నాయకులకు తెలియజేస్తున్నా పట్టించుకోని వైనం అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇకనైనా సంబంధిత అధికారులు జగనన్న కాలనీ నీటి సమస్యను పరిష్కరించాలని, ఓట్లు వేయించుకున్న ప్రజాప్రతినిధులు నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## జెసిబి తో చెండుమల్లి మిరప పంట ధ్వంసం



**పలమనేరు సెప్టెంబర్ 4:** గంగవరం మండలంలోని చిన్నూరు ఫ్లై ఓవర్ వద్ద నివాసం ఉంటున్న వెంకటేశు శ్యామలమ్మ దంపతులు 80 సెంట్లు భూమిలో చండుమల్లి మిరప పంట సాగు చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు పలమనేరు పట్టణంలోని పల్లి వీధికి చెందిన కొంతమంది పురుషులు, మహిళలు,వెళ్లి వెంకటేష్, శ్యామలమ్మ దంపతులు చండుమల్లి మిరప పంటలను సాగు చేస్తున్నారు. కొంతమంది వెళ్లి జెసిబి సహాయంతో చండుమల్లె మిరప పంటను ధ్వంసం చేయడం జరిగిందని బాధితుడు వెంకటేశు శ్యామలమ్మ ఆమె కుమార్తె జయమ్మ మీరు ముగ్గురు వెళ్లి గంగవరం పోలీస్ స్టేషన్ లో పల్లి వీధికి చెందిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటేశు శ్యామలమ్మ ఆమె కుమార్తె జయమ్మ, భూమి వద్ద ఉండగా కొంతమంది దాడి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై గంగవరం సీఐ రాంభూపాల్ ను వివరణ కోరగా... వెంకటేశు శ్యామలమ్మ ఆమె కుమార్తె జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## బీజేపీ 'జనతా వారధి'

**పలు వినతి పత్రాలు స్వీకరించిన కమలనాధులు**



**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 4:** 'మీ సమస్య... మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీధర్. ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. రోడ్ల అభివృద్ధి, సీఎం రిలీఫ్. వికలాంగుల మూడు చక్రాలు వాహనాలు, ప్రభుత్వ పింఛను, చాగల్లు సంబంధించిన పిల్లలకు తల్లికి వందనం పడలేదని..తదితర సమస్యలపై పలు వినతి పత్రాలు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని, సెప్టెంబరు రెండవ వారంలో ప్రభుత్వ పింఛన్లకు అందరూ దరఖాస్తు చేసుకునే విధంగా కూటమి ప్రభుత్వం సన్నద్ధం అవుతోందని తెలియజేశారు. ఈ రోజు వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. జనతా వారధి జిల్లా జిల్లా కన్వీనర్ ఎంఎస్ఆర్కే రాజు, కో కన్వీనర్ యానాపు ఏసు, బండి సత్య ప్రసాద్, స్వామి సూర్య కిరణ్ మీనాక్షి రెడ్డి, శివ, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**ఉట్టి కొట్టి సందడి చేసిన వేదపాఠశాల విద్యార్థులు**




**తిరుపతి రూరల్ సెప్టెంబర్ -04** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు స్వామివారి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం దైనందిన పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టారు. తర్వాత రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీకృష్ణుల వారిని అలంకార మండపంలో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయం ముందు నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదపాఠశాల విద్యార్థులు ఉట్టి కొట్టి ఉత్సాహంగా సందడి చేశారు. విద్యార్థుల కేరింతలతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా కల్యాణ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.. కాబోయే యువ నాయకుడు గంటా రవితేజ



- ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న యువ నాయకత్వం: బాణాల పరిపూర్ణచారి



**విశాఖపట్నం సెప్టెంబర్ 4:** బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో మమేకమవుతూ, ప్రతి సమస్యకు "నేను ఉన్నాను" అంటూ భరోసా కల్పిస్తున్న యువ నాయకుడు గంటా రవితేజ అని ఏపీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ బాణాల పరిపూర్ణచారి అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్న గంటా రవితేజ సేవాభావం అభినందనీయమన్నారు. తండ్రి అడుగుజాడల్లో ప్రజా సేవను కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్న ఆర్. కృష్ణయ్య వంటి నాయకుల స్ఫూర్తితో యువత కూడా ప్రజా సమస్యలపై బాధ్యతగా స్పందించాల్సిన అవసరం ఉందని పరిపూర్ణచారి అన్నారు. ఆ దిశగా గంటా రవితేజ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం విశాఖపట్నంలో స్టడీ సర్కిల్, ఆధునిక గ్రంథాలయం, సొంత భవనం ఏర్పాటు చేయాలనే అంశంపై గంటా రవితేజతో చర్చించినట్లు తెలిపారు. అవసరమైతే సొంతంగా నిధులు సమకూర్చి స్టడీ సర్కిల్ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో గంటా రవితేజ మరింతగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, రాజ్యాంగబద్ధమైన ప్రజా పదవిలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని బీసీ విద్యార్థి సంఘం తరపున కోరుకుంటున్నామని పరిపూర్ణచారి తెలిపారు. గంటా రవితేజ యువతకు, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో ప్రజా నాయకుడిగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు ఏపీ బీసీ విద్యార్థి సంఘం తరఫున సంపూర్ణ మద్దతు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బాణాల పరిపూర్ణచారి పేర్కొన్నారు. బాణాల పరిపూర్ణచారి రాష్ట్ర కన్వీనర్ బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజాంలో చిన్నశ్రీను జన్మదిన వేడుకలు



వికలాంగుడికి ట్రై సైకిల్ కు కుమార్తె హామీ



**విజయనగరం, సెప్టెంబర్ 4:** ఉమ్మడి విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదినాన్ని పురస్కరించుకుని రాజాం నియోజకవర్గంలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజాం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త తలై రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్న శ్రీను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు చిన్న శ్రీను గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓ వికలాంగుడు తనకు ట్రై సైకిల్ అవసరమని సిరి సహస్రను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సిరి సహస్ర ట్రై సైకిల్‌ను కొనుగోలు చేసి అందిస్తానని హామీ ఇచ్చారు. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో రాజాం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# అక్టోబరు 4 న రాజమహేంద్రవరంలో మహిళా సాంస్కృతికోత్సవాలు



'తరుణీ తరంగిణీ' లోగో ఆవిష్కరణ




**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 4:** రాజమహేంద్రవరం నగరంలో అక్టోబరు 4న దసరా సందర్భంగా జరగబోయే మహిళా సాంస్కృతికోత్సవాలకు సంబంధించిన 'తరుణీ తరంగిణీ' లోగోను స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ తులసి మాట్లాడుతూ సాంస్కృతిక రాజధాని అయినా రాజమహేంద్రవరం నగరంలో దసరా సందర్భంగా 'తరుణీ తరంగిణి' పేరుతో మహిళా సాంస్కృతికోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటి బయట అనేక రకాల పనులతో సతమతమవుతున్న మహిళలకు ఆటవిడుపుగాను, మానసిక ఉల్లాసాన్ని కలిగించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళల్లో అనేక రకాల అంశాల పట్ల ఆసక్తి ఉందని, ప్రతిభా పాటవాలు వున్నాయని, వాటిని ప్రదర్శించుకోవడానికి ఒక వేదికగా ఈ 'తరుణీ తరంగిణి' ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తరుణీ తరంగిణి, ఆర్ట్స్ కాలేజ్ మహిళా సాధికారత విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబరు 4వ తేదీ ఆదివారం, ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఈ ఉత్సవాలు జరుగుతాయని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, వెస్ట్రన్ డాన్స్, పాటలు పాడటం, ఏక పాత్రాభినయం, విచిత్ర వేషధారణ, కోలాటం, మైమ్, డ్రాయింగ్, కార్టూన్ గీయటం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, వాయిద్య పరికరాలు వంటి 18 రకాల అంశాలలో పోటీలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఇది పూర్తిగా మహిళల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని, ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థినులు మహిళలు వయసుతో నిమిత్తం లేకుండా 16 సంవత్సరాల నుండి ఏ వయసు వారైనా పాల్గొనవచ్చునని తెలియజేశారు. ఈ పోటీలు రెండు విభాగాలుగా జరుగుతాయన్నారు. కాలేజీ విద్యార్థినులంతా జూనియర్స్ విభాగంగా, మహిళలంతా అంటే గృహిణిలు, ఉద్యోగ ఉపాధ్యాయులు, కార్మికులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఇలాంటి వారంతా సీనియర్స్ విభాగంగాను ఈ పోటీలు జరుగుతాయని ఆమె తెలియజేశారు. పోటీలకు సంబంధించిన వివరాలతో బ్రోచర్లు కాలేజీలకు అందిస్తామని తెలియజేశారు. ఎవరు ఏ పోటీలలో పాల్గొంటారు అనేది ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. మహిళలు మేము ఇచ్చే ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు. అలాగే ప్రతి పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడతాయని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇస్తామని చెప్పారు. కార్యక్రమం రోజు పాల్గొన్న అందరికీ మధ్యాహ్నం భోజన ఏర్పాటు కూడా అక్కడే ఉంటుందని తెలియజేశారు. పెద్ద ఎత్తున మహిళలు, విద్యార్థినులు పాల్గొని ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఆర్థిక హార్థిక సహకారాలు అందించి ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రెస్ మీట్ లో ఉపాధ్యాయ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ శ్రీమణి, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు విజయ గౌరి, బాలోత్సవం నిర్వాహకులు నవీన, సుజాత విల్సన్, పాల్గొన్నారు.

# జక్కంపూడి ఇంట కృష్ణాష్టమి సందడి





**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 4:** రాజమహేంద్రవరంలో శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా స్వగృహం వద్ద సందడి నెలకొంది. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని వాహనంలో ఉంచి మహిళలు శ్రీకృష్ణుడి గీతాలు ఆలపిస్తూ కోలాటం నృత్యాలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి సైతం వారితోపాటు సరదాగా కొద్దిసేపు కోలాటం ఆడారు. అనంతరం మేళతాళాలతో కృష్ణుడిని ఆటోలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు.

# రమేష్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

## 38 ఏళ్ల సేవలకు ఎట్టకేలకు గుర్తింపు



**విజయనగరం బ్యూరో, సెప్టెంబర్ 4:** జిల్లాలోని జామి జెడ్పీ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్(తెలుగు)గా సేవలందిస్తున్న మండంగి రమేష్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన 38 సంవత్సరాల సేవలను గుర్తిస్తూ ఈ శుభవార్తను ప్రకటించారు. ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను తీర్చిదిద్దడంలో రమేష్ కీలక పాత్ర పోషించారు. జిల్లా రిసోర్స్ పర్సన్‌గా కూడా సేవలందించిన అనుభవం ఆయన విద్యా రంగంలో ఉన్న నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, సేవాభావం, పాఠశాల అభివృద్ధిపై ఆసక్తితో పనిచేస్తూ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల గ్రంథాలయ నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా పుస్తక రచనలోనూ తనదైన ముద్ర వేసిన రమేష్, విద్యకు సంబంధించిన అంశాలను విద్యార్థులు, ఉపాధ్యాయులకు చేరువ చేసే విధంగా రచనలు చేస్తున్నారు. బోధనతో పాటు సృజనాత్మక రచన, విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం వంటి విభిన్న రంగాల్లో ఆయన చేసిన సేవలు అవార్డు ఎంపికకు దోహదపడ్డాయి. 38 ఏళ్ల అనుభవం, జిల్లా రిసోర్స్ పర్సన్‌గా సేవలు, పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన, గ్రంథాలయ నిర్వహణ, పుస్తక రచన, విద్యార్థుల పట్ల సేవాభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మండంగి రమేష్‌ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండంగి రమేష్‌కు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు అభినందనలు తెలిపారు.

# కడియంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

## గోకులం నిర్వహణా నిమిత్తం తాడాల చక్రవర్తి రూ.10,116ల విరాళం





**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 4:** మండల కేంద్రమైన కడియం గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల గోకులంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా జనరల్ సెక్రెటరీ తాడాల విష్ణు చక్రవర్తి, రాజరాజేశ్వరి దంపతులు గోకులం నిర్వహణ నిమిత్తం 10,116 రూపాయలు విరాళంగా అందించారు. చక్రవర్తి దంపతులతో పాటు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు రామకృష్ణ తులసి దంపతులు, వారి కుటుంబ సభ్యులు సాయి సుబ్రహ్మణ్య చేతన్, సాయి దుర్గా కుసుమ, అరవింద్ రాజ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలసి శ్రీకృష్ణుడికి పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.


# బాక్సింగ్ లో 'సంహిత' కళాశాల విద్యార్థి ప్రతిభ



**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 4:** రాజమహేంద్రవరం 'సంహిత' డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఏ శ్రీవీర వినయ్ బాక్సింగ్ క్రీడలో విశేష ప్రతిభ కనబరిచారు. ఆగస్టు 24 నుంచి 27 వరకు అమరావతిలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఛాంపియన్ షిప్ -2026 లో బాక్సింగ్ అండర్ - 23 విభాగంలో 55-60 కేజీల విభాగంలో పాల్గొని రన్నర్ గా నిలిచారు. బాక్సింగ్ లో ప్రతిభ కనబరిచిన వినయ్ ను డైరెక్టర్ కర్రీ బాగ్యర్క సిన్హా, ప్రిన్సిపల్ తోట రామకృష్ణ , ఇతర అధ్యాపకులు అభినందించారు.

# శ్రీకృష్ణ భగవానుని సేవలో స్టార్ కృష్ణ!





**రేణిగుంటసెప్టెంబర్ -04:** జగన్నాథుడు, అవతారమూర్తి, శ్రీకృష్ణ పరమాత్మ వారి జన్మాష్టమి వేడుకలు అంబేద్కర్ స్టార్ కృష్ణ ఆధ్వర్యంలో , రేణిగుంట మండలం, జీపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణులవారి ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, స్టార్ కృష్ణ, వారి కుమార్తె డాక్టర్ నీల కృష్ణవేణి మరియు అల్లుడు ప్రవీణ్ కుమార్ పేరుమీదుగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తరువాత తిరుపతి తిరుమల దేవస్థానం వారి ధర్మ ప్రచార పరిషత్ వారి తరఫున శ్రీమతి రాధిక గారిచే అద్భుతంగా కచేరి నిర్వహించారు. సాయంత్రం టి.టి.డి. వారి అన్నమయ్య ప్రాజెక్టు వారి తరఫన హరికథా గాన కాలక్షేపము జరిగింది. అంతకు మునుపు స్టార్ కృష్ణ దంపతులు కార్వేటినగరం లోని, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేసి, స్వామివారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకొన్నారు. జీపాలెంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలలో టి.టి.డి.రిటైర్డ్ ఎంప్లాయీ సాంబశివ, రాజశేఖర్, చెంగలరాయులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కృష్ణాష్టమి వేడుకలు ఆనందంగా జరుపుకొన్నారు.



# ముగ్గురు పిల్లలతో కలిసి రెజ్లర్ ఆత్మహత్య

**రెజ్లర్ అశ్విని సహా ముగ్గురి మృతి.. మరో చిన్నారి పరిస్థితి విషమం**

**కుటుంబ వేధింపులే కారణమంటూ తండ్రి ఫిర్యాదు**

**కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. నల్‌దుర్గ్ కోట వద్ద తీవ్ర విషాదం**

**ధారాశివ్, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. 'మహారాష్ట్ర టైగ్రెస్'గా పేరొందిన జాతీయ స్థాయి మహిళా రెజ్లర్ అశ్విని మనోహర్ పాల్ తన ముగ్గురు పిల్లలతో కలిసి నల్‌దుర్గ్ కోట వద్ద లోయలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో అశ్విని, ఆమె ఐదేళ్ల కుమారుడు అజింక్యా మృతి చెందగా.. కవల కుమార్తెలలో క్రాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. మరో చిన్నారి వీరా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. జాతీయ స్థాయి రెజ్లింగ్‌లో అశ్విని ఐదు స్వర్ణాలు, ఆరు రజత పతకాలు సాధించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. క్రీడా రంగంలో గుర్తింపు పొందిన ఆమె మృతి తీవ్ర విషాదాన్ని నింపింది. అశ్విని మృతికి కుటుంబ సమస్యలే కారణమని ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్త, అత్తమామల నుంచి తన కుమార్తె శారీరక, మానసిక వేధింపులు ఎదుర్కొందని ఆయన ఆరోపించారు. ఫిర్యాదు ఆధారంగా నల్‌దుర్గ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలపై విచారణ అనంతరమే పూర్తి వివరాలు వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# పవర్ లిఫ్టర్ కేయాకు ఆన్‌లైన్ వేధింపులు

**తన చిత్రాలను అసభ్యంగా మార్ఫింగ్ చేస్తున్నారని ఆవేదన**

**నకిలీ ఖాతాలు.. ఏఐ చిత్రాలతో వేధింపులంటూ వెల్లడి**

**'నా విజయాల గురించే మాట్లాడాలనుకున్నా' అంటూ భావోద్వేగ పోస్టు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** పవర్‌లిఫ్టింగ్‌లో 140 కిలోల బరువెత్తి సంచలనంగా మారిన భారత యువ అథ్లెట్ కేయా బెనర్జీ.. ఇప్పుడు తాను ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ వేధింపులపై ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరుతో నకిలీ ఖాతాలు సృష్టించడంతో పాటు తన ముఖం, శరీరాన్ని ఉపయోగించి కృత్రిమ మేధతో అసభ్యకర చిత్రాలను తయారు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. ఇటీవల జరిగిన ఐపీఎఫ్ ప్రపంచ సబ్ జూనియర్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో కేయా రజత పతకం సాధించారు. 21 ఏళ్ల వయసులోనే 140 కిలోల బరువును ఎత్తిన ఆమె ప్రదర్శన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తన బరువుతో పోలిస్తే మూడున్నర రెట్లకు పైగా బరువును ఎత్తడంతో భారత క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించారు. అయితే తన క్రీడా విజయం తర్వాత ఆన్‌లైన్‌లో ఎదురైన అనుభవాలు తీవ్రంగా కలచివేశాయని కేయా తన కొత్త సామాజిక మాధ్యమ ఖాతాలో వెల్లడించారు. భారత మహిళా అథ్లెట్‌గా తాను లైంగిక వేధింపులతో పాటు జాతి, వంశం, కులాన్ని లక్ష్యంగా చేసుకున్న అభ్యంతరకర వ్యాఖ్యలను ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. తన ముఖం, శరీరాన్ని అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి కృత్రిమ మేధతో రూపొందించిన అనేక నకిలీ చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో కనిపించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేయా ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరుతో నకిలీ ఖాతాలు కూడా సృష్టిస్తున్నారని తెలిపారు. తాను వ్యక్తిగత జీవితాన్ని గోప్యంగా ఉంచుకోవడానికే ఇష్టపడతానని, వ్యక్తిగత ఖాతాల్లో ఫొటోలను పెద్దగా పంచుకోనని పేర్కొన్నారు. కానీ ప్రతిరోజూ సామాజిక మాధ్యమాల్లో తనకు సంబంధించిన నకిలీ చిత్రాలు కనిపిస్తుండటం తీవ్ర అసహనానికి గురిచేస్తోందన్నారు. తన పాత ఖాతాను ఇన్‌స్టాగ్రామ్ ఇప్పటికే నిలిపివేసిందని, అందులో కేవలం 300 మంది అనుచరులు మాత్రమే ఉన్నారని కేయా తెలిపారు. కొత్త ఖాతా ద్వారా ఈ విషయాలను వెల్లడించాల్సి వచ్చిందన్నారు. 'నా గురించి మాట్లాడేటప్పుడు క్రీడల్లో సాధించిన విజయాలే ప్రస్తావనకు రావాలని కోరుకున్నా. ఈ విషయాలను బహిర్గతం చేయాలని ఎప్పుడూ అనుకోలేదు. కానీ నా పక్షాన నేను నిలబడేందుకు మరో మార్గం కనిపించలేదు' అని కేయా పేర్కొన్నారు. క్రీడా రంగంలో సత్తా చాటి దేశానికి పతకం అందించిన యువ అథ్లెట్.. తన విజయాన్ని ఆస్వాదించాల్సిన సమయంలో ఆన్‌లైన్ వేధింపులను ఎదుర్కోవాల్సి రావడం మహిళా క్రీడాకారుల డిజిటల్ భద్రతపై మరోసారి చర్చకు దారితీసింది.



# మంధాన మరో అరుదైన మైలురాయి

- మూడో భారత క్రికెటర్‌గా రికార్డు!
- మూడు ఫార్మాట్లలోనూ ఒకటికి మించి సెంచరీలు
- రోహిత్, రాహుల్ సరసన స్మృతి మంధాన
- ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా క్రికెటర్
- హాంకాంగ్‌పై 124 పరుగులతో విధ్వంసం
- సెమీస్‌లోకి దూసుకెళ్లిన భారత్



**కొలంబో, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** భారత మహిళా క్రికెట్ స్టార్ స్మృతి మంధాన అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టులు, వన్డేలు, టీ20లు.. మూడు ఫార్మాట్లలోనూ ఒకటి కంటే ఎక్కువ సెంచరీలు సాధించిన మూడో భారత క్రికెటర్‌గా నిలిచారు. మహిళల ఆసియా కప్‌లో హాంకాంగ్‌పై సెంచరీతో ఈ ప్రత్యేక క్లబ్‌లో రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్ సరసన చేరారు. ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా క్రికెటర్ కూడా మంధానే కావడం విశేషం. అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్ శర్మ టెస్టుల్లో 12, వన్డేల్లో 34, టీ20ల్లో 5 సెంచరీలు సాధించగా.. కేఎల్ రాహుల్ టెస్టుల్లో 12, వన్డేల్లో 8, టీ20ల్లో 2 శతకాలు నమోదు చేశారు. ఇప్పుడు స్మృతి మంధాన టెస్టుల్లో 2, వన్డేల్లో 14, టీ20ల్లో 2 సెంచరీలతో వారి సరసన నిలిచారు. అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీల రారాజులుగా పేరొందిన సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ ఈ ప్రత్యేక జాబితాలో లేకపోవడం ఆసక్తికరం. కోహ్లీ టెస్టులు, వన్డేల్లో భారీ సంఖ్యలో సెంచరీలు సాధించినప్పటికీ అంతర్జాతీయ టీ20ల్లో ఒకే శతకం చేశారు. సచిన్ తన కెరీర్‌లో ఒకే ఒక్క అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడారు. హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో మంధాన ఆకాశమే హద్దుగా చెలరేగారు. 14 ఫోర్లు, 7 సిక్సర్లతో 124 పరుగులు చేసి భారత భారీ స్కోరుకు బాటలు వేశారు. ఆమె మెరుపు ఇన్నింగ్స్‌తో భారత్ 193 పరుగులు చేసింది. అనంతరం హాంకాంగ్‌ను 56 పరుగులకే ఆలౌట్ చేసి 137 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో మహిళల ఆసియా కప్‌లో భారత్ సెమీఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. మంధాన మాత్రం అరుదైన సెంచరీ రికార్డుతో మరోసారి భారత మహిళా క్రికెట్‌లో తన ప్రత్యేకతను చాటుకున్నారు.

# 2027 ప్రపంచకప్‌పై గురి

## బుమ్రా కోసం 'ప్లాన్ బీ'!

**స్టార్ పేసర్ ఫిట్‌నెస్‌పై బీసీసీఐ ప్రత్యేక దృష్టి**

**బెంగళూరులో మ్యాచ్ సిమ్యులేషన్ పరీక్షలు**

**ఆఫ్ఘన్ సిరీస్‌కు ముందు తుది అంచనా**

**బుమ్రాకు విశ్రాంతిస్తే ప్రిన్స్ యాదవ్‌కు ఛాన్స్**

**దీర్ఘకాలిక పనిభారం నిర్వహణకే ప్రాధాన్యం**



**బెంగళూరు, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా విషయంలో బీసీసీఐ ఆచితూచి అడుగులు వేస్తోంది. ప్రతి సిరీస్‌లోనూ అతడిని బరిలోకి దింపడం కంటే కీలక సమయాల్లో పూర్తి ఫిట్‌నెస్‌తో అందుబాటులో ఉండేలా పనిభారాన్ని నిర్వహించడానికే ప్రాధాన్యం ఇస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ముందు బుమ్రా ఫిట్‌నెస్‌ను మరోసారి పూర్తిస్థాయిలో పరీక్షిస్తోంది. ఒకవేళ అతడికి విశ్రాంతి ఇవ్వాల్సి వస్తే యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌ను ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచుతున్నట్లు సమాచారం. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సెప్టెంబర్ 4 నుంచి 9 వరకు మ్యాచ్ సిమ్యులేషన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. బుమ్రాతో పాటు నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా కూడా వీటిలో పాల్గొంటున్నారు. వైద్య బృందం వీరిని క్లినికల్‌గా ఫిట్‌గా ప్రకటించినప్పటికీ.. మ్యాచ్ పరిస్థితుల్లో శారీరక సామర్థ్యం, వరుసగా బౌలింగ్ చేసే శక్తి, పనిభారాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని అంచనా వేసేందుకే ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టీ20ల సిరీస్ కోసం భారత జట్టు సెప్టెంబర్ 10న ఢిల్లీలో సమావేశం కానుంది. సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో అంతకంటే ముందే బుమ్రా ఫిట్‌నెస్‌పై స్పష్టత రావాల్సి ఉంది. బుమ్రా విషయంలో కేవలం గాయం నుంచి కోలుకున్నారా లేదా అన్నదే కాకుండా.. మ్యాచ్ ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం, వరుసగా బౌలింగ్ చేయగల శక్తి, దీర్ఘకాలిక పనిభారాన్ని పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**'ప్లాన్ బీ'గా ప్రిన్స్ యాదవ్?**

ఒకవేళ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయిస్తే యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌కు అవకాశం దక్కవచ్చని సమాచారం. జూన్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ప్రిన్స్.. ఆ తర్వాత జింబాబ్వే పర్యటనలో గాయంతో ఇబ్బంది పడ్డాడు. ప్రస్తుతం కోలుకుని ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. 2026 ఐపీఎల్‌లో ఆకట్టుకున్న ప్రదర్శనతో ప్రిన్స్ యాదవ్‌ను పరిమిత ఓవర్ల క్రికెట్‌లో భవిష్యత్ పేసర్‌గా సెలెక్టర్లు పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో బుమ్రా అందుబాటులో లేకుంటే ఆఫ్ఘన్ సిరీస్‌లో అతడికి మరో అవకాశం దక్కవచ్చు. 2026లో గాయం తర్వాత బుమ్రా పనిభారాన్ని భారత జట్టు మేనేజ్‌మెంట్ జాగ్రత్తగా పర్యవేక్షిస్తోంది. ఒక్క ఆఫ్ఘనిస్తాన్ సిరీస్‌ను కాకుండా రాబోయే కీలక సిరీస్‌లు, 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని అతడిని వినియోగించాలన్నది బీసీసీఐ వ్యూహంగా కనిపిస్తోంది. ఫిట్‌నెస్ పరీక్షల్లో బుమ్రా పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు తేలితే ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంటుంది. లేదంటే అతడిపై తొందరపడకుండా విశ్రాంతి ఇచ్చి.. 'ప్లాన్ బీ'గా ప్రిన్స్ యాదవ్‌ను రంగంలోకి దింపే అవకాశమున్నట్లు తాజా నివేదికలు సూచిస్తున్నాయి.

# క్రికెటర్ రోహిత్‌పై రెండేళ్ల నిషేధం!

**ధృవీకరణ పత్రాల్లో మూడు పుట్టిన తేదీలు**

**వయసులో 27 నెలల వ్యత్యాసం గుర్తింపు**

**ఆస్ట్రేలియా సిరీస్ నుంచి తక్షణమే తొలగింపు**

**మరో 64 మంది యువ క్రికెటర్లపైనా చర్యలు**

**కోల్‌కతా, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** బిగ్ షాక్: క్రికెటర్ రోహిత్ యాదవ్‌పై రెండేళ్ల కఠిన నిషేధం విధించిన బీసీసీఐ రోహిత్ యాదవ్‌పై నిషేధం (19) 64 మందిపై బెంగాల్ వేటు (18) వయసు మోసాలపై ఉక్కుపాదం (19) కోల్‌కతా, సెప్టెంబర్ 4 (స్పందన న్యూస్): వయసు ధృవీకరణ పత్రాల్లో తీవ్ర అవకతవకలకు పాల్పడిన భారత అండర్-19 జట్టు ఆటగాడు, బెంగాల్ లెగ్ స్పిన్నర్ రోహిత్ యాదవ్‌పై భారత క్రికెట్ నియంత్రణ మౌలిక మండలి (దీజజ×) రెండేళ్ల పాటు కఠిన నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. నూతన క్రికెట్ సీజన్ ముందస్తుగా క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (జూాదీ) చేపట్టిన పత్రాల పరిశీలనలో ఈ జాలీ మోసం వెలుగుచూసింది.



ఇటీవల శ్రీలంక పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసి, త్వరలో ఆస్ట్రేలియాతో జరగబోయే ద్వైపాక్షిక సిరీస్‌కు ఎంపికైన రోహిత్ వద్ద వేర్వేరు పుట్టిన తేదీలతో ధృవీకరణ పత్రాలు ఉండటమే కాకుండా, వయసులో ఏకంగా 27 నెలల వ్యత్యాసం ఉన్నట్లు నిరూపితమైంది. దీంతో అతడిని ఆస్ట్రేలియా సిరీస్ నుంచి తక్షణమే తొలగించి, దేశంలోని అన్ని రాష్ట్రాల క్రికెట్ సంఘాలకు హెచ్చరిక సమాచారం పంపారు. రోహిత్ యాదవ్‌తో పాటు ఇలాంటి వయసు వ్యత్యాసాలకు పాల్పడిన మరో 64 మంది క్రికెటర్లపై బెంగాల్ క్రికెట్ సంఘం వేటు వేసింది. ఈ నిషేధిత జాబితాలో 2022 అండర్-19 ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో కీలక పాత్ర పోషించిన ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ రవికుమార్ కూడా ఉండటం క్రికెట్ వర్గాల్లో సంచలనం రేపింది. రవికుమార్ వయసులో 40 నెలలకు పైగా భారీ వ్యత్యాసం ఉన్నట్లు నిర్ధారించడంతో అతడి పాత జూనియర్ రికార్డులన్నింటినీ రద్దు చేశారు. భారత జూనియర్ క్రికెట్‌లో సుదీర్ఘకాలంగా ప్రధాన సమస్యగా మారిన వయసు మోసాలను తీవ్రంగా పరిగణిస్తున్న బీసీసీఐ, 2020లో స్వచ్ఛందంగా నిజమైన వివరాలు వెల్లడించేందుకు ఇచ్చిన సడలింపులను ఉల్లంఘించిన ప్రతీ ఒక్కరిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేసింది.



# కృష్ణాష్టమి స్పెషల్

## రాధే కృష్ణ అంటూ నాట్య భంగిమల్లో అలరించిన 'అనసూయ'

## 'కృష్ణుడికి అంతా తెలుసు.. నాకు అది చాలు' అంటూ వ్యాఖ్య

## సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా ఫొటోలు, వీడియో

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రముఖ యాంకర్, నటి అనసూయ భరద్వాజ్ ప్రత్యేకంగా సందడి చేశారు. సంప్రదాయ ఎర్రచీరలో నాట్య భంగిమలతో దిగిన ఫొటోలతో పాటు భక్తిగీతానికి నృత్యం చేసిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు, వీడియో అభిమానులను ఆకట్టుకుంటూ వైరల్‌గా మారాయి. 'తులసీ కోమలవేణి...' అనే కన్నడ భక్తిగీతానికి అనసూయ నృత్యం చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో అభినయంతో కూడిన నాట్య భంగిమలను ప్రదర్శించారు. ఈ వీడియోకు 'కృష్ణుడికి అంతా తెలుసు.. నాకు అది చాలు' అంటూ క్యాప్షన్ జోడించారు. అంతేకాకుండా ప్రశాంతత, స్వీయ నియంత్రణ, స్వచ్ఛత, క్షమాగుణం, ముక్కుసూటితనం, జ్ఞానం వంటి లక్షణాల ప్రాధాన్యాన్ని ప్రస్తావిస్తూ అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. అనసూయ పోస్ట్‌కు అభిమానుల నుంచి స్పందన వస్తోంది. ఇటీవల సనాతన ధర్మంపై ఆమె చేసిన వ్యాఖ్యల చుట్టూ సామాజిక మాధ్యమాల్లో చర్చ జరిగిన నేపథ్యంలో.. కృష్ణాష్టమి సందర్భంగా ఆమె పంచుకున్న తాజా వీడియో కూడా నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.



# నోరుపారేసుకున్న నటి కస్తూరి

కొందరు సెలబ్రిటీలు ఏం మాట్లాడినా, ఏం చేసినా ఖచ్చితంగా వివాదాస్పదం అవుతుంది. ఈ కోవలోకే వస్తారు తమిళ నటి కస్తూరి శంకర్. మనసులో ఎలాంటి భావం ఉన్నా ఉన్నది ఉన్నట్లు ముఖం మీద చెప్పడంతో ఈమె ముందు వరుసలో ఉంటారు. తొలి నుంచి డేరింగ్ అండ్ డాషింగ్ బిహేవియర్‌తో ఏరికోరి వివాదాల్లో చిక్కుకున్నారు కస్తూరి. సినీరంగంలో మహిళలపై వేధింపులు, క్యాస్టింగ్ కౌచ్‌తో పాటు తమిళనాడులో ఉంటున్న తెలుగువారిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఆ తర్వాత కాస్త సైలెంట్ అయినప్పటికీ తిరిగి యాక్టీవ్ అయ్యారు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తుతం హీరో పాత్రలను చూపిస్తున్న విధానంపై కస్తూరి శంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1991లో ఆతా ఉన్ కోయిలే సినిమా ద్వారా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆమె.. మూడున్నర దశాబ్ధాల కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వందకు పైగా చిత్రాల్లో నటించారు. నిప్పు రవ్వ, గాడ్ ఫాదర్, సొగ్గాడి పెళ్లాం, మెరుపు, చిలక్కొట్టుడు, అన్నమయ్య, మా ఆయన బంగారం, ఆకాశ వీధిలో, డాన్ శీను, శమంతకమణి, సింబా వంటి సినిమాలతో తెలుగువారిని పలకరించారు. కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకున్న కస్తూరి ఆ తర్వాత తన కెరీర్‌కు కొన్నాళ్లు బ్రేక్ ఇచ్చి ఫ్యామిలీ, పిల్లల కోసం అంకితమయ్యారు. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కస్తూరి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారిపోయారు. సినిమాలే కాదు బుల్లితెరపైనా ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను అలరిస్తున్నారు. తెలుగులో ఆమె నటించిన గృహలక్ష్మి సీరియల్.. ప్రేక్షకులకు కస్తూరిని దగ్గర చేసింది. ప్రస్తుతం ధర్మస్థల నియోజకవర్గం అనే తెలుగు మూవీలో కస్తూరి శంకర్ నటించారు. ఇందులో నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్‌లో కస్తూరి నటించినట్లుగా వార్తలు వస్తున్నాయి. మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై మేరుం భాస్కర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర, వరుణ్ సందేశ్, వితికా షేరులు ఈ సినిమాలో కీలకపాత్రలు పోషించారు. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 4న ధర్మస్థల నియోజకవర్గం మూవీ వరల్డ్ వైడ్‌గా విడుదలైంది. ఈ సినిమా ప్రమోషన్స్ కార్యక్రమాల్లో భాగంగా చిత్ర యూనిట్ ఓ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడారు. ఈ మధ్యకాలంలో అన్ని రకాల సినిమాలు వస్తున్నాయి. సినిమాను సినిమాగానే చూడాలని ఒకపక్క ఉంది. తెలుగు సినిమాలు చూస్తూ పెరిగిన దానిని, మాయాబజార్.. కృష్ణార్జున యుద్ధం, ప్రేమాభిషేకం లాంటి సినిమాలు చేసి పెరిగాను. అప్పుడు చూస్తే తెలుగు సినిమాల్లో హీరోలంటే దేవుడు.. దేవుడి అవతారాలు కనిపించేవి. ఆ తర్వాత సాంఘిక చిత్రాలు వచ్చాయి. వాటిలో హీరో పోలీస్, లాయర్, విప్లవకారుడు, న్యాయం కోసం పోరాడే వ్యక్తిగా కనిపించాడు. ఇప్పుడొచ్చే సినిమాల్లో స్మగ్లర్, క్రిమినల్, గ్యాంగ్‌స్టర్ అలాంటి సినిమాలే వస్తున్నాయి. ఇలాంటి వాటి మధ్య ఒక సామాజిక బాధ్యతతో, సామాజిక సందేశంతో వస్తున్న మూవీ అంటే చాలా అరుదు అన్నట్లుగా మారిపోయింది. అలాంటి సినిమాల్లో మా ధర్మస్థల నియోజకవర్గం కూడా ఒకటి అని కస్తూరి చెప్పారు. డైరెక్టర్ ప్రభ గారు నా దగ్గరికి వచ్చిన స్టోరీలో ఒక లైన్ చెప్పారు. అప్పుడే ఆ స్టోరీ నాకు బాగా నచ్చేసింది. నిర్మాత భాస్కర్ గారు ఏఎం రత్నంగారి టీమ్.. నన్ను తెలుగువారిని పరిచయం చేసింది భారతీయుడు చిత్రం. ఆ కనెక్షన్ కూడా నాకుంది. భారతీయుడు, అన్నమయ్య లాంటి సినిమాలు చేసి ఆ తర్వాత పెళ్లి చేసుకుని ఫారిన్‌కి వెళ్లిపోయా. ఇప్పుడు మళ్లీ తిరిగొచ్చి గృహలక్ష్మిగా అందరికి దగ్గరైన కస్తూరిని ఈ సినిమాలో ఎలా చూపిస్తారో అనుకున్నాను. కానీ ఆయన వచ్చి నన్ను దారుణమైన నెగిటివ్ క్యారెక్టర్ చేయించడంతో షాకయ్యా. నేను ఇప్పటి వరకు ఇలాంటి రోల్‌లో అస్సలు చేయలేదు. కస్తూరి అంటే మా ఇంటి ఆడపిల్ల అని అందరూ అనుకునేవారు.. కానీ ఈ సినిమాలో చీర కూడా కట్టనివ్వలేదు అని కస్తూరి తెలిపారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి.



## తొలిసారి 'హారర్ కామెడీ' బాటలో

# మాస్ మహారాజా

## హారర్ కామెడీగా కొత్త మూవీ

## సంక్రాంతి కానుకగా విడుదల



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** ఇటీవల విడుదలైన 'ఇరుముడి' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద రూ. 200 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టిన మాస్ మహారాజా రవితేజ, తన భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో ఊహించని వినూత్న బాట పట్టారు. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ బ్లాక్‌బస్టర్ విజయం ఇచ్చిన జోష్‌తో, కెరీర్‌లోనే మునుపెన్నడూ చేయని సరికొత్త కథాంశాలను ఆయన ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన చిత్రానికి అంగీకారం తెలిపారు. తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో రవితేజ తొలిసారిగా 'హారర్ కామెడీ' జోనర్‌లోకి అడుగుపెడుతుండటం సినీ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. వివేక్ ఆత్రేయ మార్క్ స్క్రీన్‌ప్లే, రవితేజ నటన, ఎనర్జీ తోడైతే థియేటర్లలో వినోదం హామీ అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. లక్ష్మణ్, శ్రీని నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉంది. దీంతో పాటు 'రాజ రాజ చోర' ఫేమ్ హసిత్ గోలి దర్శకత్వంలో శ్రీవిష్ణుతో కలసి దిల్ రాజు నిర్మిస్తున్న మల్టీస్టారర్ కామెడీ చిత్రంలోనూ రవితేజ నటించనున్నారు. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# ఓటీటీలోకి కాంట్రవర్సీ మూవీ

ఇటీవల కొన్ని సినిమాలు విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలు లేదా సంభాషణల విషయంలో కొన్ని సంస్థలు ఈ చిత్రాలను వ్యతిరేకించడంతో అవి థియేటర్లలో విడుదల కావడం లేదు. అలాగే బోల్డ్ కంటెంట్ కారణంగా కూడా కొన్ని సినిమాలు విడుదల కాలేదు. అయితే, ఈ చిత్రాలు ప్రస్తుతం ఓటీటీలో అందుబాటులో ఉన్నాయి. ప్రేక్షకులు కూడా ఈ చిత్రాలను ఓటీటీలో చూసేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. అలా థియేటర్లలో నిషేధానికి గురై ఓటీటీలో సంచలనం సృష్టించిన సినిమా 'అన్‌ఫ్రీడమ్'. బాలీవుడ్ దర్శకుడు రాజ్ అమిత్ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో ఉగ్రవాదం, మత ఛాందసవాదం, స్వలింగ సంపర్కం, ప్రేమ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి సున్నితమైన అంశాలు ఉన్నాయి. దీంతో 2015లో ఈ చిత్రానికి భారతదేశంలో థియేటర్లలో విడుదలకు ఆమోదం లభించలేదు. 'అన్‌ఫ్రీడమ్' సినిమా కథ వివిధ పాత్రల జీవితాల చుట్టూ తిరుగుతుంది. ఒకవైపు ఇది ఉగ్రవాదం, మత ఛాందసవాదం వంటి సమస్యలను ప్రస్తావిస్తూనే, మరోవైపు తమ సొంత గుర్తింపు, ప్రేమ, తాము కోరుకున్నట్లుగా జీవించే హక్కు కోసం పోరాడుతున్న వ్యక్తుల కథను ఆవిష్కరిస్తుంది.'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలో విడుదల కోసం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ)కి సమర్పించారు. అయితే, చిత్రంలోని కొన్ని సన్నివేశాలు, సున్నితమైన అంశాలపై బోర్డు అభ్యంతరం తెలిపి, పలు మార్పులను సూచించింది. స్వలింగ సంపర్కానికి సంబంధించిన డైలాగులు, శృంగార సన్నివేశాలు, అలాగే ఉగ్రవాదానికి సంబంధించిన కొన్ని సీన్లు, డైలాగులను తొలగించాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. అయితే నిర్మాతలు మాత్రం సెన్సార్ బోర్డు సూచించిన మార్పులు చేయడానికి నిరాకరించారు. సన్నివేశాలను లేదా కంటెంట్‌ను మార్చడం వల్ల సినిమా అంతా ఎఫెక్టివ్ గా ఉండదని దర్శక నిర్మాతలు భావించారు. దీని తర్వాత, చిత్ర బృందం సెన్సార్ బోర్డు నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీల్ చేసింది. అయినప్పటికీ, 'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలోని థియేటర్లలో విడుదల చేయడానికి అనుమతించలేదు. భారతదేశంలో విడుదల కానప్పటికీ 'అన్‌ఫ్రీడమ్' అంతర్జాతీయంగా పలు సినిమా ఈవెంట్లు, ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ లోనూ ప్రదర్శితమైంది. పలు సున్నితమైన అంశాలను చూపించిన తీరుకు పలు ప్రశంసలు, అవార్డులు కూడా వచ్చాయి. సెన్సార్‌షిప్, భావ ప్రకటనా స్వేచ్ఛ, భారతీయ సినిమాలో సున్నితమైన అంశాల చిత్రీకరణపై చర్చలను రేకెత్తించిన చిత్రాలలో 'అన్‌ఫ్రీడమ్' సినిమాను ఒకటిగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంది.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at NUTAN OFFSET PRINTERS, R.S.NO. 434, PLOT NO 16,17, AUTO NAGAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520007. Ediotr: **MOHAMMED MURTHUZA,** PRGI No:APTEL/26/A3949, www.samayam.net Mobile No. **7036644111, 9490140565**